

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం
5-12-2023
పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


## ఘనంగా మూడో కార్తీక సోమవారం పూజలు



**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** హరహర మహాదేవ శంభోశంకర.. ఓం నమశ్శివాయ: అంటూ భక్తులు శివనామస్మరణ చేశారు. కార్తీక మాసం మూడో సోమవారం పూజలు నగరంలో పలు చోట ఘనంగా నిర్వహించారు. శివుడికి సోమవారం తెల్లవారు జాము నుంచే అభిషేకాలు చేయించారు. ఉసిరిచెట్టుకు ప్రార్ధనలు చేశారు. సాలిగ్రామ పూజలు కూడా నిర్వ హించారు. అన్నదానాలు చేశారు. బిచ్చగాళ్లకు ఆర్ధిక సాయం చేశారు. కార్తీక మాసం నేపథ్య ంలో నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించారు. దీపాలు వెలిగించి నదీ మాతకు అర్పించారు.సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలు కిటకిట లాడాయి. వన్టైన్లోని భీమలింగేశ్వరాలయం, బురుజుపేటలోని భావనరుషి ఆలయాలకు భక్తులు పోటీత్తారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షిం చారు. తీర్థప్రసా దాలు అందజేశారు.

## యుద్ధవీరులకు 'విజయస్తూపం' వద్ద నివాళి

### ఘనంగా నేవీ డే



**విశాఖపట్నం, డిసెంబర్ 4 మేజర్‌న్యూస్:** పాకిస్తాన్‌పై భారత్ సాధించిన యుద్ధ విజయానికి చిహ్నంగా విశాఖ బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన 'విక్టరీ ఎట్ సీ' స్తూపం వద్ద నేవీ సిబ్బంది సోమవారం ఘనంగా నివాళులర్పించారు. భారత సైనికుల పోరాట పటిమను ఈ సందర్భంగా నేవీ సిబ్బంది గుర్తు చేసుకుని పుష్పగుచ్ఛాలుంచారు. వార్ మెమోరియల్ వద్ద తూర్పు నావికా దళం సెల్యూట్ చేసింది. వైస్ అడ్మిరల్ రాజేష్ పెందేర్కర్ సహా విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్, జీవీఎంసీ కమిషనర్ సీఎం మిగతా 2లో

### గంటకు 14 కి.మీ. వేగంతో

# దూసుకొస్తున్న మిచాంగ్

- మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం?
-నెల్లూరు-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం-. కోస్తా జిల్లాలో భారీ వర్షాలు
- పలు జిల్లాలో పాఠశాలలకు సెలవు
- అధికారుల అప్రమత్తం



**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుపాను గంటకు 14కి.మీ వేగంతో ముందుకు కదులుతున్నట్లు ఏపీ విపత్తుల నిర్వ హణ సంస్థ తెలిపింది. ఈ తుపాను బంగా ళాఖాతంలో వాయవ్య దిశగా కదులుతున్నట్లు వెల్లడిరచింది. చెన్నైకి 130 కి.మీ, నెల్లూరుకు 220కి.మీ. బాపట్లకు 330 కి.మీ, మచిలీ పట్నానికి 350 కి.మీ దూరంలో కేంద్రీకృత మైనట్లు తెలిపింది. సోమవారం కోస్తా తీరానికి సమాంతరంగా పయనించనున్న తు పాను.. మంగళవారం మధ్యాహ్నం నాటికి తీవ్ర తుపా నుగా మారి నెల్లూరు-మచిలీపట్నం మధ్య తీ రం దాటనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడిరచింది. మత్స్యకారులు సముద్రంలో వేట కు వెళ్లొద్దని సూచించింది.

**కోస్తా జిల్లాలో వర్షాలు..**

తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరుతో పాటు తిరుపతి జిల్లాలో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షంతో ఆయా ప్రాంతాల్లో చలి ప్రభావం పెరిగింది. బాపట్ల సహా పలు తీరప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. తుపాను తీవ్రత దృష్ట్యా జిల్లాల్లో అధికారులకు సెలవులను రద్దు చేశారు.

**పలు జిల్లాలో పాఠశాలలకు సెలవు**

మిచౌంగ్ తుపాను నేపథ్యంలో పలు జిల్లాల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. విశాఖపట్నంతో పాటు కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ఇచ్చారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్టు విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున వెల్లడిరచారు. ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు కూడా మిగతా 2లో

## సామాన్యుడి ఆరోగ్యము కోసమే హెల్త్ క్లినిక్

### - మడపాంలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనం ప్రారంభం.



**నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:**నరసన్నపేట మండలం మడపాం గ్రామంలో రూ. 20.30 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్.ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆరోగ్యమే మహాభాగ్యము అనే మన సూక్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్యుడి సంరక్షణ కోసం సచివాలయ పరిధిలో హెల్త్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరికీ వారి గ్రామాల్లోనే వైద్యం అందుతుందని కృష్ణ దాస్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, జెసిఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు , అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, మడపాం సర్పంచ్ రాపర్తి ఎరుకవాడు, ఎంపీటీసీ రువ్వ వాసు, ఎంపీడీవో మధుసూదన్ రావు, వీఆర్వో మారెళ్ల అప్పలనాయుడు, ప్రగధ గోపి, యువజన విభాగం నాయకులు శేఖర్ తోపాటు పరిసర ప్రాంతాల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల పంటనష్టం జరగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్



**విజయనగరం బ్యూరో, డిసెంబరు 04, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ఏ.పి.తీరం వైపు దూసుకువస్తున్న దృష్ట్యా కోస్తా జిల్లాల్లో ప్రాణనష్టం జరగకుండా ఆయా జిల్లా కలెక్టర్‌లు అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. వ్యక్తులతో పాటు పశువుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం ఉదయం మించౌంగ్ తుఫాను ఏపి తీరాన్ని బాపట్ల వద్ద దాటే అవకాశం వుందని మిగతా 2లో

### మిచౌంగ్ తుపాను పట్ల

## అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలి.**
**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడాలి.**
**ఖరీఫ్ పంట రైతు నష్టపోకుండా అండగా నిలవండి.**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం..**



**పార్వతీపురం, డిసెంబర్4, మేజర్‌న్యూస్:** వాతావరణ శాఖ హెచ్చరికలు రాష్ట్ర నలు మూలల వాయుగుండం అత్యంత వేగంగా కదులుతూ కేంద్రీకృతం అవుతున్న నేపథ్యంలో మించౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యాచరణ చేపట్టి ముందస్తు జాగ్రత్త చర్యలు గైకొని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. సోమవారం తన ఛాంబర్ లో తుఫాన్ తీవ్రకర పరిస్థితులపై విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా జిల్లా నలుమూలల తుఫాన్ తాకిడికి రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు కళ్ళల్లో ఉండే ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టి సురక్షిత ప్రాంతాలకు చేరవేసినట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలతో ఆన్లైన్ విధానం పనిచేయకపోయినప్పటికీ ఆఫ్లైన్ల ద్వారా వివరాలు సేకరించి కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 1.7 లక్షల ఎకరాలలో వరి పంట మిగతా 2లో

### ప్రభుత్వ సేవలన్నీ

## ప్రజలకు చేరువలోనే ఉంటాయి

**విశాఖ పశ్చిమ వైసీపీ కో-ఆర్డినేటర్ ఆడారి ఆనంద్ కుమార్**
**62వ వార్డులో సచివాలయ భవనం ప్రారంభం**



**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మల్కాపురంలోని జీవీఎంసీ 62వ వార్డు పరిధి త్రినాథపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం ఏపీ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద కుమార్ ప్రారంభి0చారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఆ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావుతో కలసి భవన ప్రారంభ అనంతరం ఆనంద్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువలో ఉండాలనే ఉద్దేశ్యంతో ఏపీలో సీఎం జగన్ ప్రారంభి0చిన ఈ సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తూ, వారికి ఆర్థిక చేయూతనందిస్తూ అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. రానున్న రోజుల్లో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాల్ని ప్రవేశపెట్టి వారి జీవితాల్లోనూ వెలుగులు నింపనున్నారని ఆయన వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా మళ్లీ వైసీపీకే పట్టం కట్టాలని ఆనంద్ ప్రజల్ని కోరారు. కార్యక్రమంలో విశాఖ పశ్చిమ మండలం-1 అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, నాధ్, సచివాలయాల జేఏసీ కన్వీనర్ బోగవిల్లి నాగభూషణం, త్రినాథపురం సచివాలయ కన్వీనర్లు ఎస్. సత్యనారాయణ, బి. సూర్యనారాయణ, చంటి తదితరులతో పాటు ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వల0టీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

# కావాల్సిన వారికి కట్టబెట్టేందుకేనా?

### 6న జీవీఎంసీ అత్యవసర కౌన్సిల్-వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు

### -గత కౌన్సిల్‌లో తీసుకున్న తీర్మానాల పరిస్థితేంటి?-ఈ కౌన్సిల్‌లో ప్రశ్నిస్తామంటున్న ఇతర సభ్యులు



**విశాఖపట్నం, డిసెంబర్ 4 మేజర్‌న్యూస్:** జీవీఎంసీలో అధికార వైసీపీ సభ్యుల తీరు ఇప్పటికే ఘోరంగా ఉంది. కౌన్సిల్‌లో 62మంది సభ్యులుంటే వారిలో మాట్లాడి, ప్రశ్నించేది కూడా 'ఆ నలుగురే'. మిగతా అధికార పార్టీ సభ్యులంతా ఉత్సవ విగ్రహాలే. అధికార పార్టీ సభ్యుల సంఖ్య అధికంగా ఉండడంతో వారు చెప్పిందే వేదం అన్నట్టు ఉంటోంది. ప్రతిపక్షాల మాట గానీ, వారి అడిగే ప్రశ్నలకు సమాధానం గానీ ఉండడం లేదు. అంతెందుకు అధికార పార్టీ సభ్యులు చెప్పిందే తీర్మానాల్లోకి వెళ్తోంది. ఒకరిద్దరు ప్రశ్నిస్తున్నా అది చెల్లుబాటు కావడం లేదు. గత కౌన్సిల్‌లో 74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఇప్పటి వరకు సమాధానం లేకపోవడాన్నే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇప్పుడిదంతా ఎందుకుంటే గత నెలలో కౌన్సిల్ నిర్వహించారు. ఆ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల్లో మెజారిటీ స్థాయిలో తీర్మానాలేవీ అమలు కాలేదు. కానీ ఈ నెల 6న మళ్లీ కౌన్సిల్ అంటూ అధికారులు ఓ ప్రకటన జారీ చేయడంపై అందరిలోనూ విస్మయం వ్యక్తమవుతోంది.

**వాళ్లకు లబ్ధి చేకూర్చేందుకేనా?**

జీవీఎంసీలో ప్రస్తుతం ఆ నలుగురు చెప్పిన మాటే చెల్లుతోంది. మరోవైపు సాధారణ ఎన్నికల సమయం వచ్చేస్తోంది. దీంతో అధికార మిగతా 2లో

### చంద్రబాబుకు యువనేత

## మౌర్యసింహ స్వాగతం

**గోపాలపట్నంలో ఎమ్మెల్యే గణబాబు అనుయాయుల ఆత్మీక పలకరింపు**



విశాఖపట్నం, : మాజీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తనయుడు, యువనేత మౌర్యసింహ సాదర స్వాగతం పలికారు. సింహాద్రప్పన్న దర్శనం కోసం విశాఖ విచ్చేసిన చంద్రబాబుకు గోపాలపట్నంలో ఎమ్మెల్యే గణబాబు అనుచరులు ఆత్మీయంగా పలకరించారు. ఆ సమయంలో విశాఖ టీడీపీ కార్పొరేటర్లు, నేతలు, జేనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలూ ఉన్నారు.

# దూసుకొస్తున్న మిచౌంగ్

(మొదటి పేజీ తరువాయి)

తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని డీఈవోకు ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు.

## కావాల్సిన వారికి కట్టబెట్టేందుకేనా?

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నేతలు, సభ్యులకు లబ్ధి చేకూర్చేందుకు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. అందుకే అత్యవసర సమావేశమంటూ అధికారులు ప్రకటనిచ్చేశారన్న ఆరోపణలున్నాయి. నగర శివార్లలో పలు ప్రాజెక్టుల్లో అధికార పార్టీ సభ్యులకు వాటాలున్నాయి. జీవీఎంసీ తరఫున అనుమతులు కావాలంటే కౌన్సిల్‌లో ఆమోదం తప్పనిసరి. శివార్లలో వస్తున్న వెంచర్లలో చాలా వరకు అధికార పార్టీ నేతలవే. వారికి లబ్ధి చేకూర్చేందుకు అత్యవసరంగా రోడ్లు, కాలువలు నిర్మించేస్తున్నారు. స్థానికులు కూడా ఆశ్చర్యపోయేలా పనులు వేగవంతం చేసేస్తున్నారు. అదే విధంగా కోట్లాది రూపాయల పనులకు గ్రీన్ సిగ్నల్ పొందేందుకే ఈ నెల 6న కౌన్సిల్ నిర్వహిస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కౌన్సిల్‌ను బాయ్‌కట్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## యుద్ధవీరులకు 'విజయస్తూపం' వద్ద నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సాయికాంత్ వర్మ, రిట్మైర్డ్ రియర్ అడ్మిరల్, నేవీ ఫౌండేషన్ విశాఖ చాప్టర్ ఉపాధ్యక్షులు టి. సుధాకర్ తదితరులు యుద్ధ వీరుల సేవల్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ రక్షణతో పాటు ఆస్తుల్ని కాపాడుతూ ప్రజల్ని అన్ని విధాలా కాపాడుకుంటామని నేవీ సిబ్బంది ప్రతిన బూనారు. వాతావరణ ప్రతికూల నేపథ్యంలో ఏటా డిసెంబర్ 4న జరగాల్సిన నేవీ విన్యాసాలు ఈ సారి వాయిదా పడిన విషయం తెలిసిందే. తమిళనాడు సహా పలు ప్రాంతాల్లో రక్షణ చర్యల కోసం నేవీ సిబ్బంది పయణమైన నేపథ్యంలో తిరిగి ఈ నెల 10తేదీన నేవీ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

## తుఫాను వల్ల పంటనష్టం జరగకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

తుఫాను హెచ్చరికల కేంద్రం సూచనలు చేస్తున్న దృష్ట్యా కోస్తా ప్రాంతంలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లు అప్రమత్తంగా వుంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను సహాయక చర్యలపై ముఖ్యమంత్రి సోమవారం జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.

ఖరీఫ్ సీజనుకు సంబంధించి వరి పంట కోతకు వచ్చిన దృష్ట్యా రైతులకు పంటనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటివరకూ కోతలు చేపట్టని పక్షంలో కోతలు పూర్తిచేయకుండా వారికి సూచించాలని, కోతలు పూర్తయిన పక్షంలో రైతుల వద్ద వున్న ధాన్యం తక్షణమే కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే పంటనష్టం అంచనాలు వేసి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తుఫాను నష్టం త్వరగా అంచనా వేయడంలో వలంటీర్ల వ్యవస్థను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిజాస్టర్ మేనేజర్ అథారిటీ డి.పి.ఎం. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుపాను పట్ల...

(మొదటి పేజీ తరువాయి)

వేయడం జరిగిందని ఇప్పటివరకు 4200 మెట్రిక్ టన్నుల ధాన్యం నూర్పులు జరిగాయని అందులో 629 మెట్రిక్ టన్నులు రైతుల వద్ద సురక్షితంగా ఉన్నగా మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు.ధాన్యము ఇతర వ్యవసాయ దిగుబడులు పట్ల ఏమైనా సమస్యలు ఉంటే సమీప వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చి రక్షణ పొందాలని సూచించారు. జిల్లాలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలో తుఫాను మూలంగా త్రాగునీటి కష్టాలు రాకుండా అందుబాటులో ఉన్న అన్ని వాటర్ ట్యాంకులు సామర్థ్యం మేరకు ఫిల్ చేసి ఉంచామని కరెంటు సమస్య తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం వద్ద 79 జనరేటర్ లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలో 107 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 2700 వరకు చిన్న సాగునీటి చెరువులు ఉన్నాయని తుఫాన్ బీభత్సం నేపథ్యంలో ఆయాచోట్ల కరకట్టలు తెగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితి అంచనా వేసి పై అధికారులకు సమాచారం ఇచ్చేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకున్న సమాచారం మేరకు వరద ఉధృతి పెరిగే అవకాశం లేదని జిల్లాలో రైతాంగము ప్రజలు ప్రశాంతంగా ఉండాలని సూచించారు. తుఫాను ఈదురు గాలులు మూలంగా రహదారులపై ఎక్కడైనా చెట్లు స్తంభాలు పడి దారి దిగ్బంధం జరిగితే వెనువెంట చర్యల కోసం 27 రోడ్డు క్లియరెన్స్ టీములను అందుబాటులో ఉంచినట్లు అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని పెట్రోల్ బంకుల్లో సామర్థ్యం మేరకు పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉండే విధంగా ఆదేశాలు ఇచ్చామని అలాగే ఆయా బంకుల్లో జనరేటర్ సదుపాయాన్ని కల్పించినట్లు ఎక్కడ వాహనదారులకు డీజిల్ సమస్యలు తలెత్తే ప్రశ్నలేదని స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా జిల్లాలో 79 లోతట్టు ప్రాంతాలను ముంపు గ్రామాలను గుర్తించామని వాటికి సమాంతరంగా 79 సురక్షిత షెల్టర్ ప్రదేశాలను ఏర్పాటు చేసి కుటుంబాలు ప్రశాంతంగా ఉండేందుకు మౌలిక వసతులను కూడా కల్పించడం జరిగిందని రెవెన్యూ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉండి తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. తుఫాన్ అనంతరం గ్రామాల్లో బురద మురుగు పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా నెలకొనకుండా బ్లీచింగ్ క్లోరినైజేషన్ చర్యలు కోసం సంబంధిత ప్రాంతాలలో పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచామని ఎక్కడ అనారోగ్య పరిస్థితుల ఒకవేళ ప్రజల అనారోగ్య పారిన పడితే గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఆసుపత్రిలో తక్షణ వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తుఫాన్ బీభత్సం దృష్ట్యా ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప ఇల్ల నుండి బయటకు రావద్దని మూడు రోజులపాటు అవసరమైన వంట దినుసులను అంటిపెట్టుకొని జాగ్రత్త పడాలని కోరారు.

## ఆస్తి, ప్రాణనష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

-48 గంటలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం,డిసెంబరు4(మేజర్‌న్యూస్):మిచౌంగ్ తుపానుతో జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. తుపాను హెచ్చరికతో జిల్లాలో తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కి హాజరైన అనంతరం ఆయన ఫ్రంట్ లైన్ అధికారులతో మాట్లాడారు.తుఫాను బాపట్ల జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉందని, శ్రీకాకుళం జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పారు. అధికారుల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సత్వరమే చర్యలు చేపట్టేలా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. వరి కోతలు చేయరాదని ముందుగానే హెచ్చరించామని, భారీ వర్షాలు కురిస్తే ఆహార పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జి.అర్.రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇంఛార్జి డిఆర్వో జయ దేవి, జిల్లా వ్యవసాయ అధికారి కే. శ్రీధర్, బి.అర్.అర్ వంశధార ప్రాజెక్టు ఎస్ఈ డోల తిరుమలరావు, జిల్లా ఉద్యాన అధికారి ప్రసాద్, డీఎస్వో వెంకట రమణ, మత్స్య శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, సర్వ శిక్షా అభియాన్ ఏపిసి జయ ప్రకాష్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శిమ్మ నేతాజీ, ఏపీఈపిడిసిఎల్ ఎస్ఈ జిల్లా అగ్నిమాపక శాఖాధికారి జే. మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## ఊబిలో చిక్కుకుని ఇద్దరు మహిళలు మృతి

జోగారావుపేట శారదా నదిలో దుర్ఘటన

అనకాపల్లి జిల్లాలో విషాదం



కశింకోట, న్యూస్‌లీడర్, డిసెంబర్ 4: శారదా నదిలో పడి ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన అనకాపల్లి జిల్లా కశింకోట పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జోగారావుపేటకు చెందిన అరట్ల మంగ లక్ష్మి (35), మరుపురెడ్డి లక్ష్మి (40) కార్తీక సోమవారం నేపథ్యంలో శారదా నదికి వెళ్లారు. నదిలో దీపాలు విడిచి పెట్టే క్రమంలో వీరిద్దరూ కాలు జారి ఊబిలో చిక్కుకున్నారు. ఘటన సోమవారం ఉదయం 4.30గంటల సమయంలో కావడంతో బయటకు వచ్చేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఇద్దరూ మృతి చెందారని స్థానికులు చెబుతున్నారు. మంగలక్ష్మికి ఇద్దరు ఆడపిల్లలు, మరుపురెడ్డి లక్ష్మికి ఓ పాప, ఓ బాబు ఉన్నారు. ఇరు కుటుంబాలూ వ్యవసాయంపైనే ఆధార పడుతున్నాయి. సమాచారం అందుకున్న కశింకోట ఎస్ఐ నాగేశ్వరరావు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలించామన్నారు. పవిత్ర కార్తీక మాసంలో, నదిలో పుణ్యస్నానం చేసి, దీపాలు వదిలేందుకు వెళ్లిన మహిళలిద్దరూ ఇలా మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## తుపాను ప్రభావంతో పలు విమాన సర్వీసులు రద్దు

### ప్రకటించిన ఇండిగో

**విశాఖపట్నం, డిసెంబర్ 4 మేజర్‌న్యూస్** మిచాంగ్ తుపాను నేపథ్యంలో పలు విమాన సర్వీసులు రద్దు చేసినట్టు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. వాతావరణ మార్పుల కారణంగా విశాఖ నుంచి చెన్నై వెళ్లాల్సిన రెండు సర్వీసుల్ని నిలిపేశామని స్పష్టం చేసింది. అదే విధంగా విశాఖ నుంచి హైదరాబాద్ బయలుదేరాల్సిన మరో రెండు సర్వీసులతో పాటు ఒక విజయవాడ సర్వీసును కూడా రద్దు చేసినట్టు పేర్కొంది. తుపాను ప్రభావం ఏపీతో పాటు తమిళనాడులోనూ కనిపిస్తోంది. దీంతో కోయంబత్తూరు-చెన్నై మధ్య కూడా రెండు విమాన సర్వీసుల్ని ఇండిగో రద్దు చేసింది. అంతేకాకుండా పలు విమానాల్ని చెన్నై ఎయిర్‌పోర్టు నుంచి బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయానికి మళ్లించారు. ఇలా ఇప్పటి వరకు దాదాపు 11విమానాల్ని దారి మళ్లించినట్లు సమాచారం.

## రూ.90లక్షల విలువైన సిగిరెట్లు పట్టివేత

### 18లక్షల సిగిరెట్లను స్వాధీనం చేసుకున్న కస్టమ్స్




విశాఖపట్నం, న్యూస్‌లీడర్, డిసెంబర్ 4: విదేశీ బ్రాండ్‌ల సిగిరెట్లను రవాణా చేస్తున్న రెండు వాహనాల్ని కాకినాడ కస్టమ్స్ డివిజన్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూ.90లక్షల విలువైన 18లక్షల నిషేధిత విదేశీ సిగిరెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 3న రాజానగరం జాతీయ రహదారి సమీపంలో పట్నా నుంచి రెండు వాహనాలొస్తున్నట్టు విశ్వశనీయ వర్గాల ద్వారా కస్టమ్స్ అధికారులకు సమాచారం అందింది. కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండానే విదేశీ బ్రాండ్ సిగరెట్లను స్మగ్లింగ్ చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. సరకు పరిశీలన నిమిత్తం అధికారులు ఈ రెండు వాహనాలను కాకినాడ ప్రాంత రమణయ్యపేటలోని తమ కార్యాలయానికి ఎస్కార్ట్ సహాయంతో తరలించారు. ఒక వాహనంలో 30 హెచ్‌డీపీఏ ప్యాక్‌తో ఉన్న బ్యాగుల్లో 9లక్షల ప్యారిస్ బ్రాండ్ సిగరెట్లతో పాటు రెండో వాహనంలోనూ అదే విధంగా ప్యాక్ చేసి బ్యాగుల్లో గోల్డ్ విమల్ బ్రాండ్ సిగిరెట్లు ఉన్నట్టు గుర్తించారు. సిగిరెట్లను రవాణా చేస్తున్న వాహనాల్లో సరైన ధృవపత్రాలేవీ లేవు. అంతేకాకుండా ప్యాకేజీలపై తయారీదారుల పేరు, ఫ్యాక్టరీ చిరునామా, 'మేడ్ ఇన్ ఇండియా' గుర్తులు కనిపించలేదు. దీంతో సరకును స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.%ళి9:45 జూఎ, 04/12/2023ఠ% ం91 92918 50522: ఫోటోలున్నాయి

## శ్రీముఖలింగేశ్వరా దేవాలయాలో వర్షం పడుతున్న తగ్గని భక్తులు.



జలుమూరు మేజర్ న్యూస్ డిసెంబర్ 0 4: కార్తీక మాసం మూడవ సోమవారం జలుమూరు మండలాలలోని వివిధ దేవాలయాలు భక్తులతో కిటకిట లాడారు . పలు ఆలయాలు భక్తులతో వేకువజాము నుండి పూజలు నిర్వహించారు. జలుమూరు మండలంలోని శ్రీముఖలింగం లోని శ్రీ మధుకేశ్వర ఆలయం కు వేకువ జాము నుండి భక్తులు అధిక సంఖ్యలో క్యూ లైన్ లో నిలబడి స్వామికి పూజలు నిర్వహించారు. తుఫాను ప్రభావం కారణంగా ఉదయం 7 గంటల నుండి వర్షపు జల్లులు పడుతున్న భక్తులు క్యూ లైన్ లో గొడుగులు వేసుకొని నిలబడి అనంతరం స్వామికి పూజలు నిర్వహించారు. చల్లవానిపేట, కొమనాపల్లి టెక్కలి, హిరమండలం శ్రీకాకుళం, సారవకోట మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఆటోలు బస్సుల్లో, కొందరు కాలినడకన ప్రయాణం చేసి శ్రీముఖలింగేశ్వరుని దర్శించి పూజలు నిర్వహించారు. పల్లె గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు వెళ్లి దర్శించి పూజలు నిర్వహించారు. తుఫాను కారణంగా పలు పల్లె గ్రామాలకు చెందిన రైతులు పండిన పంటను తడిసిపోకుండా చూసేందుకు పలు గ్రామాలు ప్రజలు గ్రామాలకు పరిమితమయ్యారు.

# 2024 లో దక్షిణాది వ్యక్తి ప్రధానమంత్రి కావాలి

జగన్ బండారం ఢిల్లీలో బయటపడతా

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు అభినందనలు

బిజెపి ఉత్తర భారత దేశానికి మాత్రమే పరిమితం

- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



భీమునిపట్నం, డిసెంబర్ 04, మేజర్ న్యూస్ : 2024 లో దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తి దేశ ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అభిప్రాయపడ్డారు. సోమవారం భీమిలి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో రాజీవ్ గాంధీ మరణానంతరం పీ.వీ.నరసింహారావు ప్రధానమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయనకి ఎలాంటి గౌరవం లభించిందో అందరికీ తెలిసిందేనని ఎద్దేవా చేశారు. గొప్ప ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి దేశం దివాలా తీయకుండా వ్యవహరించిన పి.వి.నరసింహారావుకు కనీసం దేశ రాజధాని ఢిల్లీలో సమాధి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తి దేశానికి ప్రధాన మంత్రి కావలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణలో నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ కు అభినందనలు తెలియజేశారు. ఇక భారతీయ జనతా పార్టీ కేవలం ఉత్తర భారతదేశానికే పరిమితమైందని, ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

జగన్ బండారం ఢిల్లీలో బయటపడతా : బివి రామ్

త్వరలో ఆంధ్రప్రదేశ్ కు జరగబోయే ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్రమంగా ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. దనికి సంబంధించి తగిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఆ ఆధారాలు అన్నింటిని ఢిల్లీలో బయట పెడతానన్నారు. గరుడ యప్ ద్వారా రాష్ట్రంలో అనేకమంది పేర్లు ఓటర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని అందుకు కారణమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్ళక తప్పదన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే ఈనెల 21వ తేదీన వైయస్ జగన్ పుట్టినరోజును జైలులో జరుపుకుంటారని వ్యాఖ్యానించారు. మరోవైపు విశాఖ రాజధాని పేరుతో వైయస్ జగన్ తో కలిసి విజయసాయిరెడ్డి భీమిలిలో భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. విజయసాయి రెడ్డి కూడా జగన్ తో పాటు జైలుకు వెళ్లక తప్పనిసరి పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి గంటా నూకరాజు, విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, 3వ డివిజన్ కార్యదర్శి కొక్కిరి అప్పన్న, డాక్టర్ పపూర్ నికుంజ్, డివిజన్ ఉపాధ్యక్షుడు మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గుడిలో భారీ అన్న దాన కార్యక్రమం



ఆనందపురం 4: మేజర్ న్యూస్ ఆనందపురం మండలం గుడిలోవ లో మూడవ కార్తీక సోమవారం పురస్కరించుకొని శివాలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. తెల్లవారుజామున మూడు గంటలకి ఆలయాలు భక్తులతో నిండిపోయాయి.గుడిలోవ రంగనాథ స్వామి కొండపైన భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసారుఆలయ అర్చకులు కృష్ణ శర్మ ప్రత్యేక పూజలు చేపట్టారుమధ్యాహ్నం సుమారు 3,000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛంద సేవకులు షినగం రామారావు, రేగాన శంకరరావు, మీసాల నరసింగరావు, పట్నాల బంగారు నాయుడు,మాజీ ఎంపీటీసీ లొడగల వెంకటరావు ,బుత్తుల మధు, షినగం రమణ,గొంప ఈశ్వరావు, చందక శంకర్రావు,వెములవలస సింహవలం ,పాల్లూరి రాజు పాలూరి బంగారునాయుడు,,కొర్రా మల్లికార్జున రావు ,కోరాడ రమణ (కిరాణ షాపు),చందక శంకర్, , చందక వెంకటరావు ,బాయిన కోటేశ్వర రావు ,ముద్దాడ సన్యాసిరావుబంక కృష్ణం నాయుడు, చందవరపు కుమార్ ,చందక శంకర్,యన్. సోమినాయుడు పిళ్ళ రాజు ,ఉప్పాడ నవీన్ కుమార్ మేడిశెట్టి రాంజీ , లంక సంతోష్‌తదితరులు భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు

## శిథిలావస్థకు చేరుకున్న గెద్దపేట గ్రామ రక్షిత మంచినీటి పథకం



పద్మనాభం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్: మండలంలో గెద్దపేట గ్రామంలో ఉన్న పాత రక్షిత మంచినీటి పథకం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అయితే గ్రామంలో గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నిర్మించిన మంచినీటి ట్యాంక్ నేడు శిథిలావస్థకు చేరుకుంది. ఇది ఎపుడు కూలితుందో ఎవరి ప్రాణాలను తీస్తందోనని గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ట్యాంక్ వద్ద మంచినీరు పట్టకుంటున్న సమయంలో తాము బిక్కుబిక్కు మంటూ భయపడుతున్నట్లు వారు తెలిపారు. చాలా కాలం క్రితం నుండి ఈ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకున్న విషయం అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు. దీనిని పట్టించుకొనే అధికారులు కరవయ్యారని ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గెద్దపేట గ్రామంలో పాత మంచినీటి ట్యాంక్ ను తొలగించి నూతన ట్యాంక్ ను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీధర్మశాస్త సేవా పీఠంలో అన్నదానం చేసిన భీమిలి మండల వైసీపీ అధ్యక్షుడు గాడు శ్రీను.



పద్మనాభం,డిసెంబర్ 4 మేజర్ న్యూస్: మండలంలో మద్దిగ్రామంలో ఉన్న శ్రీ ధర్మశాస్త అయ్యప్ప సేవా పీఠంలో మూడవ కార్తీక సోమవారం సందర్భంగా అయ్యప్ప స్వాములకు భీమిలి వైసీపీ అధ్యక్షుడు గాడు శ్రీను అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు మూడు వందల మంది అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, భవానీలకు పద్మనాభం ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకలు పాల్గొన్నారు.

# లెజెండ్స్ మ్యాచ్ రద్దు



మధురవాడ మేజర్ న్యూస్ డిసెంబర్ 4::: లెజెండ్స్ క్రికెట్‌టోర్నమెంట్‌లో భాగంగా పీఎం పాలెంలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ%--%వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 2వ తేదీన ఇండియా క్యాపిటల్%--%మణిపాల్ టైగర్స్, 3న గుజరాత్ జైంట్స్%--% సదరన్ సూపర్‌స్టార్స్ జట్లు తలపడిన విషయం తెలిసిందే. అయితే ఈ మూడు రోజుల మ్యాచ్ లలో భాగంగా ఈరోజు సోమవారం రాత్రి 7 గంటలకు మణిపాల్ టైగర్స్, అర్బన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ మిచౌంగ్ తుపాను కారణంగా రద్దు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్‌లో భాగంగా తదుపరి మ్యాచ్‌లు ఆడేందుకు క్వాలిఫై అయిన గుజరాత్ జైంట్స్, మణిపాల్ టైగర్స్, అర్బన్ రైజర్స్ హైదరాబాద్, ఇండియా క్యాపిటల్ జట్లు సూరత్‌కు బయలుదేరి వెళ్లాయి అని నిర్వాహకులు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ కి తాళాలు




మధురవాడ మజర న్యూస డసంబర 4 పొలస స్టషన్లకు అనధికారకంగా లంచ్ బ్రేక్ ఇస్తున్నారు. 24 గంటలు సేవలందించడంలో మొదటిగా నిలిచింది పోలీస్ శాఖ తర్వాత ఆరోగ్యశాఖ. అర్ధరాత్రి అయినా యెవరికి ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీస్ స్టేషన్ అన్నదమ్ములు అమ్మానాన్నలు ఉన్నా లేకున్నా వాళ్ల ద్వారా కుటుంబ సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులే. అటువంటి పోలీసులు స్టేషన్లకు తాలాలు వేస్తే ప్రజా సమస్యలు తీరేది ఎక్కడ పట్టించుకునేది ఎవరు .ఈ నిర్లక్ష్యానికి బాధ్యత ఎవరిది. అధికార యంత్రాంగం కళ్ళు మూసుకుంటుంద అని బాధితులు లబోదిబో మంటున్నారు. వివరాల్లోకి వెళితే పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులకు అడ్డు ఆపు లేకుండా పోయింది. స్పెషల్ డ్రైవ్లు అంటూ డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ అవగాహన డ్రైవ్ అంటూ ఇలా ఏవేవో డ్రైవ్ పేర్లు చెప్పుకుంటూ వాహన చోదకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు హోంగార్డులు కానిస్టేబుల్ లదే ఇష్టరాజ్యం అయిపోతుంది పూర్తి యూనిఫామ్ కూడా ధరించుకున్న విధులు నిర్వహిస్తున్నారు వీరి పై అధికారులు కూడా వీళ్ల బాటలోనే నడుస్తున్నారు. ఆవు చేను మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న తీరున ఉంది వీళ్ళ పరిస్థితి. డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో వైన్ షాపులకు 10 నుండి 20 మీటర్ల దూరంలో (%ఎతీమఫ్ష్త్రవ ఖఞ్శ్రీఎఓవతీ%) మద్యం పరీక్ష యంత్రం సహాయంతో ఆగి ఉన్న ఆటోలకు సైతం డ్రైవర్లను పిలిచి బలవంతంగా ఊదించి మరి కేసులు రాస్తున్నారు ప్రభుత్వమే మద్యం దుకాణాలను పెట్టి మళ్ళీ అదే ప్రభుత్వం మద్యం షాపుల వద్ద అక్రమంగా ఇలా చేస్తే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి అని వాపో తున్నారు. సమస్యను పై అధికారులు గ్రహించి ట్రాఫిక్ సమస్యలను నియంత్రించే మార్గంలో చర్యలు తీసుకోవాలి తప్ప ఇలా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే క్రమంలో కేసుల రాయడమే పనిగా పెట్టుకునే వ్యవహారాలు మానుకోవాలని పబ్లిక్ తో ఫ్రెండ్లీ పోలీసింగ్ తీరులో పనిచేయాలని అలాగే పోలీస్ స్టేషన్లకు తాళాలు వేయడం పద్ధతి సరి కాదని స్టేషన్కు వచ్చిన వారిని దూషణలతో అసభ్య పదజాలంతో మాట్లాడటం సబబు కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

# రైతులకు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అందరూ కూడా కోత

మునిపట్నం, డిసెంబర్ 04, మేజర్ న్యూస్ : వాతావరణ శాఖ సూచనలు మేరకు ఈ నెల 3 వ తేదీ నుంచి తుఫాను ప్రభావం ఉంటుంది కనుక వరి పంట కోతలు వాయిదా వేయమని రైతులకి అన్ని విధాలుగా చెప్పటం జరిగింది.అలాగే కోసిన పంట పన్నలన్నిటిని చిన్నచిన్న కుప్పలుగా పెట్టుకొని జాగ్రత్త %జ%చేసుకోవలసినట్లుగా గత వారం రోజుల గా రైతులకు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అందరూ కూడా కోత అయిన పంటను కుప్పలు గా పెట్టి జాగ్రత్త చేసుకున్నట్లుగా భీమిలి మండల వ్యవసాయాధికారి బి . శివ కోమలి తెలిపారు. సోమవారం సంగివలస, నగరపాలెం, తాటితూరు గ్రామాల్లో వరి పొలాలు చూడటం జరిగిందని, ప్రస్తుతానికి ఎక్కడా ఎటువంటి ఇబ్బంది జరగలేదని తెలిపారు.

# కూచిపూడి నృత్య పోటీలకు విశేష స్పందన

## వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు-దాడి రత్నాకర్ చే విజేతలకు బహుమతులు అందజేత

**అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి లో అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి విశాఖ జిల్లా కూచిపూడి నృత్య పోటీల విజేతలకు వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ చే బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల కూచిపూడి సబ్ జూనియర్ విభాగంలో పి.పరాస్మి (విశాఖ ) ప్రథమ స్థానం, డి.యాషిక (గాజువాక) ద్వితీయ స్థానం, వి.లాస్యశ్రీ (శ్రీహరిపురం) తృతీయ స్థానంలో నిలిచారు . జూనియర్స్ విభాగంలో కె.నిత్య (చోడవరం) ప్రథమ, వై.మహంతి (యలమంచిలి) ద్వితీయ, గీతిక (సింధియా) తృతీయ స్థానాలో నిలవడం జరిగింది. సీనియర్స్ విభాగంలో కారుణ్య శ్రీ (అనకాపల్లి) ప్రథమ, పి.హిమజ (శ్రీహరిపురం) ద్వితీయ, ప్రగన్యశ్రీ (పెందుర్తి) తృతీయ స్థానాల్లో నిలిచారు. కూచిపూడి గ్రూప్పు విభాగంలో ప్రథమ స్థానం లో విశాఖపట్నం, ద్వితీయ స్థానంలో అనకాపల్లి, తృతీయ స్థానం అచ్చుతాపురం గ్రూపులు నిలిచారు. ఫోక్ గ్రూప్పు విభాగంలో మొదటి స్థానం అనకాపల్లి, ద్వితీయ స్థానం యలమంచిలి, తృతీయ స్థానం శ్రీహరిపురం గ్రూప్పు నిలిచారు. జిల్లా నలుమూలల నుంచి 160 మంది నృత్య కళాకారులు హాజరయ్యారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి మెడల్, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అములోజు శ్రీను, కొణతాల రాజు, తరుణి వాణి, చింతా లక్ష్మాజీ, ఇంటి త్రినాధ్, బుద్ద స్పందన, పోటీల న్యాయనిర్ణేతలుగా గీతగాయత్రి, ప్రసన్నలక్ష్మి వ్యవహరించారు





## కార్తిక మాసంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు



**నాతవరం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:**నాతవరం మండలం చమ్మ చింత గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ విశ్వేశ్వర ఆలయంలో శోభకృత్ నామ సంవత్సర కార్తిక మాసం లో మూడో సోమవారం కావడం తో ఉత్తర వాహిని వద్ద వెలిసిన శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు పవిత్ర కార్తిక మాసంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు , అభిషేకాలు , నిర్వహించారు. ముఖ్యంగా విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం మూడో సోమవారం నాడు అన్న సమాధాన చేయడం అలవాటు అదేవిధంగా ఈరోజు భారీగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు అలాగే కోలాటం పోటీలను కూడా నిర్వహించారు. మొదటి బహుమతి కృష్ణాపురం కోలాటం బృందం వారికి, రెండో బహుమతి ఆర్ కొత్తూరు మరియు నాతవరం కోలాట బృందం వారు గెలుచుకున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి



**పాయకరావుపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్:**కరువు బారిన పడిన ప్రాంతాలను వెంటనే కరువు మండలాలుగా ప్రకటించాలని అలాగే ఎటువంటి షరతులు పెట్టకుండా రైతులు వద్ద ఎలా ఉన్న ధాన్యాన్ని అలాగే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు డిమాండ్ చేశారు.కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం,కేంద్రప్రభుత్వం వెంటనే గ్యాస్,డీజిల్, పెట్రోలు,బస్సుల పైన ప్రయాణికుల పైన వేస్తున్న పన్నులను రద్దు చేయాలని మరియు ప్రత్యక్ష పన్నులను ఉపసంహరించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ గ్యారంటీతో రైతులకు,జనధన్ బ్యాంకు అకౌంట్ ఖాతా దారులందరికి క్రెడిట్ కార్డులు ఇవ్వాలని అన్నారు.కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని,ప్రాథమిక సహకార సంఘాలు చేనేత,మత్స్యకార తదితర సహకార సంఘాల రుణాలు రద్దుచేయాలి అన్నారు.

## ఘనంగా వీరవల్లి అగ్రహారం లో శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వ్రత కల్ప కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** వీరవల్లి అగ్రహారం లో శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వ్రత కల్ప పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్), తనయులు ముత్యాల సతీష్ హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) , తనయులు ముత్యాల సతీష్ మాట్లాడుతూ జిల్లాలోని వీరవల్లి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వ్రతకల్ప కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తొలుత గ్రామ ప్రజలు మేళ తాళాలతో, పూల వర్షం కురిపిస్తూ, భారీ బాణసంచా వెలిగించి ఎంవిఆర్ కు ఘన స్వాగతం పలికారు . దారిపొడవునా పూలు జల్లి ఊరేగింపు గా తీసుకెళ్లారు. ఎం వి ఆర్ ను చూసేందుకు పరిచయం చేసుకునేందుకు గ్రామ పెద్దలు, స్థానికులు ఎగబడ్డారు. ఎంతో సేవాగుణం కలిగిన వ్యక్తి తమ గ్రామానికి రావడం పట్ల గ్రామ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం స్వామివారి వ్రత పూజా కార్యక్రమాలను, అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ కు గజమాల వేసి, శాలువ కప్పి, జ్ఞాపక తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు, సంజు టీం సభ్యులు అధికసంఖ్యలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం.



దుంబ్రిగుడ మేజర్ న్యూస్:-అల్లూరి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి గౌరీశంకర్, ఐఇ కోఆర్డినేట్ కె భాస్కరరావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర రావు గారు మాట్లాడుతూ మండల పరిధిలో గల దివ్యంగ పిల్లలందరూ భవిత కేంద్రాని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అందించే సేవ సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి ఏ కిరణ్ కుమార్, పి కల్యాణి , సిబ్బంది పార్వతి , విద్యార్థులు పాల్గొన్నారు.

## తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్: మిఛాంగ్ తుపానుకు జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో ఆయన సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మిఛాంగ్ తుపాను జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వివిధ శాఖల జిల్లా అధికారులు యంత్రాంగాన్నంతా అప్రమత్తం చేయాలన్నారు. విపత్తు ముగిసిన వెంటనే పునరుద్ధరణ కార్యక్రమాల నిర్వహణకు మండల స్థాయిలో బృందాలను నియమించామన్నారు. మండలలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించడానికి కటింగ్ యంత్రాలు, జెసిబి లు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు బృందాలు సిద్ధం చేసుకోవా లన్నారు. రవాణాశాఖ, ఆర్ అండ్ బి, ట్రాన్స్కో, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, ఎంపీడీవోలు బృందంలో ఉంటారని చెప్పారు. పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆ కేంద్రాలలో పారిశుద్ధ్యం, వైద్యం కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు చేయాలన్నారు. తుఫాను తర్వాత గ్రామాలలో అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా ప్రతిరోజు తగిన పారిశుధ్య పనులు నిర్వహించాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. గ్రామాలలో తక్షణ వైద్య సదుపాయాలకు ఆశాలను, అవగాహన కల్పించేందుకు అంగన్వాడి కార్యకర్తలను వినియోగించాలన్నారు. సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్లను కూడా భాగస్వామ్యులను చేయాలన్నారు. భారీవర్షాలకు పంటలకు, తోటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. నష్టం జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి రైతులకు తెలియజేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అదనపు ఎస్పీ విజయ భాస్కర్, జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు, ఉద్యానవనాధికారి ప్రభాకర్ రావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ హేమంత్, సి పి ఓ జి రామారావు ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఎస్ఓ కేవీఎల్ఎన్ మూర్తి, డి.ఎం. జయంతి డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు మత్స్యశాఖ డిడి పి. ప్రసాద్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లక్ష్మి డీఈవో వెంకట లక్ష్మమ్మ పంచాయతీరాజ్ ఈఈ వీరంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లిలో ఘంటసాల జయంతి వేడుకలు



**అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:**అనకాపల్లి యత్రావారి వీధి లోని సిద్దార్థ సంస్థ కార్యాలయ ప్రాంగణంలో సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘంటసాల 101 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఘంటసాల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం మాట్లాడుతూ ఘంటసాల గానం ద్వారా తెలుగు జాతి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప గాయకుడన్నారు. ఘంటసాల తెలుగు చలన చిత్రాలలో వివిధ రకాల పాటలు, పద్యాలు శ్లోకాలు ,ప్రైవేట్ గీతాలు సుమారు పది వేల పైగా పాడిన గాన గంధర్వుడు అని ఘంటసాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ సంస్థ కార్యవర్గ సభ్యులు, పట్నాల కృష్ణ మోహన్,రొబ్బి మల్లేశ్వర రావు, ఘంటసాల అభిమానులు కొత్తూర్తి రామారావు, కాలెపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 2.8 మి.మి వర్షపాతం నమోదు.

**జి మాడుగుల డిసెంబర్ 4 మేజర్‌న్యూస్ :**మండలంలో తుఫాన్ ప్రభావం వల్ల విస్తారంగా వర్షం కురిసింది.ఈదురు గాలులు తోకుడిన వర్షం కారణంగా ప్రజలు తమ దైనందిక పనులకు ఇబ్బందులు పడ్డారు.తుఫాన్ వల్ల పాఠశాలలు సెలవులు ప్రకటించారు.మండలంలో సోమవారం 2.8 మిల్లీ మీటర్ల మర్షపటం నమోదు అయినట్టు తహశీల్దారు అప్పల స్వామి తెలిపారు.తుఫాన్ ప్రభావం వల్లాండ్లంలో ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరిగినట్టు పిర్యాదులు అందలేదని,ఆయాన తెలిపారు. తుఫాన్ వల్ల రాబోయే మరో 24 గంటకు తీవ్ర వర్షం ,గాలులు ఉండబోతున్నాయి, ఎక్కడైనా రహదారులు కొట్టుకు పోయినా, వంతెనలు తెగి పడ్డ, చెట్లు విరిగి పోయినా పోలీసులకు సమాచారం ఇవాలని ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్తితులలో బయటకు రావద్దని, చెట్ల కింద, శిధిలాల వంతెనలు వద్ద ఎక్కువ సేపు ఉందా వద్దని, తుఫాన్ వల్ల కలిగే %వ% రకమైన నష్టం జరిగినా 9440940221,9398126443 నంబర్లకు సమాచారం ఫోన్ ద్వారా తెలపాలని ఆయన కోరారు.



## యువ గళం పాదయాత్ర స్వాగత ముఖద్వారానికి స్థల పరిశీలన



పాయకరావుపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్:నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర పాయకరావుపేటకు రానున్న నేపథ్యంలో స్వాగత ముఖ ద్వారం ఏర్పాటు చేయడానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత స్థలాన్ని పరిశీలించారు.తాండవ నది ఒడ్డున శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం గుడి వద్ద స్వాగతం ముఖద్వారం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, లాలం కాశీ నాయుడు,పల్లా విలియం కేరి, చింతకాయల రాంబాబు,వేములపూడి అప్పారావు, కసింకోట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి



అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:అనకాపల్లిలో పలు శివాలయాన్ని పవిత్ర కార్తీక మాసం మూడవ సోమవారం నాడు శివ క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు స్వామివారి దర్శించుకుని పంచామృత అభిషేకాలు నిర్వహించారు, ధ్వజస్తంభం, జమ్మి చెట్టు వద్ద మహిళలు దీపాలు వెలిగించారు. పలు స్వచ్ఛంద సంస్థలు ప్రసద వితరణ కార్యక్రమం చేపట్టారు. ప్రధానంగా భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు జరిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. గవరపాలెం కోటవీధి స్వయం భూ భోగలింగేశ్వరస్వామి ఆలయంలో ఆ దేవస్థాన ఛైర్మన్ ఆళ్ళ నాగేశ్వరరావు అధ్వర్యంలోను ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేల్పులవీధి శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మెయిన్ రోడ్ లో ఉన్న సిద్ధిలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి, కాశీ స్వామి దేవస్థానం చైర్మన్ తాటికొండ కాంబాబు,సిద్ధి లింగేశ్వర దేవస్థానం చైర్మన్ నుదుటిపాటి తాతాజీ, ఈవో కీర్తి ఆదినారాయణ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## మిచాంగ్ తుఫానుతో అప్రమత్తంగా ఉండాలి- డిప్యూటీ సిఎం సూచనలు



వి మాడుగుల,డిసెంబర్,04, మేజర్ న్యూస్ మిచాంగ్ తుఫానుతో జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మాడుగుల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయు గుం వి మాడుగుల మరవచ్చునని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వరి ధాన్యాలు కోసిన (వరిపనలను) సురక్షిత ప్రాంతాలకు తరలించి టార్పాలిన్లు రక్షణగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు ప్రమాదకర గడ్డలు వాగులు దాటి ప్రయాణాలు చేయవద్దని మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగమంతా స్థానికంగానే అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ,ఆర్%ఊ%బి విద్యుత్, పోలీస్ శాఖ అధికారులు సహా ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎక్కడ నష్టం జరిగినా వెంటనే తదుపరి చర్యలు చేపట్టాలని మాడుగుల ఎంపీడీఓ, చీడికాడ ఎమ్మార్వో కార్యాలయాలయాలలో సోమవారం నాడు సమీక్ష ఏర్పాటు చేసి అధికార యంత్రాంగాన్ని పంచాయతీరాజ్ %ఊ% గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశించారు. ఆయన వెంట ఎంపీపీ రామధర్మజ మండల పార్టీ అధ్యక్షులు రాజారాం, చీడికాడ ఎంపిపి ఎమ్మార్వో, ఎంపిడిఓ మండల అధ్యక్షులు రాజబాబు, తదితరులు ఉన్నారు.

## కె.ఎన్ పురం చర్చి లో జరగబోయే వేడుకలకు ఎంవిఆర్ ఆర్థిక సహకారం



అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లా కె.ఎన్ పురం చర్చి లో వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త , సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆర్థిక సహకారం అందించారు. స్థానిక నర్సింగరావుపేట లోని ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో సోమవారం కె.ఎన్ పురం చర్చి లో జరగబోయే వేడుకలకు ఎంవిఆర్ తమ వంతు గా ఆర్థిక సహకారం చేశారు. ఈ నెలలో జరగబోవు క్రిస్మస్ వేడుకలకు తన వంతు సహాయంగా ఇరవై ఐదు వేల రూపాయలను ఆ క్రైస్తవ సోదరులకు విరాళంగా ఎంవిఆర్ తన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ, సేవా గుణంతో మనమందరం జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. ఎదుటివారిపట్ల ప్రేమాభిమానాలు చూపిస్తూ, వారి యందు ప్రేమ దయ కలిగి ఉంటే వారు మనల్ని తప్పక ఆదరిస్తారన్నారు. మనందరి జీవితాలను ఆనందమయం చేసుకొనేందుకు ఏసు ప్రభు నామం ఒక్కసారి పలికినా చాలన్నారు.అంతటి శాంతమూర్తి ఏసుప్రభు వు అన్నారు. ఈ మేరకు క్రైస్తవ సోదరులు తమ చర్చ్ కు రావాలని ఎంవిఆర్ ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు, సంజూ బాబు టీం సభ్యులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.


### తహసీల్దార్ వారి కార్యాలయం గోపాపట్నం

రిక.నెం.1629/2023/ఎ/తేది. 30/11/2023,

గోపాలపట్నం మండలం, మాధవధార గ్రామ కాపురస్తులు శ్రీ దాట్ల వెంకటస్యూర్య భాస్కరరాజు తండ్రి ; సూర్యనారాయణ రాజుగారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్ఓసీ) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము పేరు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|
| ఇంటి నెం. 58-21-1 సీతారామరాజునగర్, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం | 5/1సి,<br>5/2<br>5/3 | 191 చదరపు గజములు<br>13 చదరపు గజములు<br>18 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గోపాలపట్నం

### తహసీల్దార్ వారి కార్యాలయం గోపాపట్నం

రిక.నెం.1628/2023/ఎ/తేది. 30/11/2023,

గోపాలపట్నం మండలం, మాధవధార గ్రామ కాపురస్తులు శ్రీ దాట్ల వెంకట స్యూర్య భాస్కరరాజు తండ్రి ; సూర్యనారాయణ రాజు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (ఎన్ఓసీ) నిరంభ్యతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసిందిగా కోరియున్నారు

| గ్రామము పేరు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|
| ఇంటి నెం. 58-21-1 సీతారామరాజునగర్, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం | 5/3 | 222 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసిందిగా కోరడమైనది

తహసీల్దార్, గోపాలపట్నం

### GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

PUBLIC NOTICE

RC No. 13763/2019/ACP-II Dt. 04-12-2023

The Commissioner, Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has proposed 12.00 Mtrs wide Master Plan Road from NH-5 to Ganesh Nagar in Sy. Nos. 40/3 Part of Madhurawada Village. This office taken up for road widening 12 mtrs (40 feet). As per Govt. Memo. No 2250050/M2/2023, dt. 30.10.2023

| S.NO. | RDP No. | NAME | SURVEY No. | Ext.in Sq.Mts |
|---|---|---|---|---|
| 1 | L-8A | D PadmajaW/o D Venkata Janardhana Rao | 40/3 | 25.901 |
| 2 | L-8B | D Padmaja W/o D Venkata Janardhana Rao | 40/3 | 25.857 |
| 3 | L-8C | D Padmaja W/o D Venkata Janardhana Rao | 40/3 | 25.273 |

The above 3 No's properties are some of those affected in the widening for issuance of TDR from NH 5 to Ganesh Nagar.

Hence, the general public are here by informed to submit their objections/ suggestions if any, in this regard within 15 days from the date of publication of this notification to GVMC pertaining to the above approval of 12.00 Mtrs, this office taken up for road widening 12 Mrs (40 feet) from NH-5 to Ganesh Nagar, failing which it will be considered that there are no objections / suggestions etc., and the above approval of Issuance of TDR will be processed as per rules.

Sd/- Commissioner, GVMC

# జీవీఎంసిలో 'జగనన్నకు చెబుదాం'కు 57వినతులు



## జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు

విశాఖపట్నం డిసెంబర్ 4:- జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 57 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 15, 3వ జోన్ కు 12, నాలుగవ జోన్ కు 3, 5వ జోన్ కు 5, ఆరవ జోనుకు 10, 7వ జోన్ కు 1, 8వ జోన్ కు 5, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 5, ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 1, రెవెన్యూ విభాగమునకు 7, ప్రజా ఆరోగ్య విభాగమునకు 4, పట్టణ ప్రణాళిక విభాగమునకు 32, ఇంజనీరింగ్ విభాగమునకు 7, మొక్కల విభాగానికి 1, యు సి డి విభాగానికి 5 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులను సంబంధిత విభాగాధిపతులు నిర్ణీత సమయంలో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు డా.వై. శ్రీనివాసరావు, ప్రధాన ఇంజినీరు రవికుమార్, సిసిపి సురేష్, చీప్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, డెప్యూటీ డైరెక్టర్ ఆఫె హార్టికల్చర్ ఎం.దామోదరావు, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ %ు% ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, శ్యాంసన్ రాజు, గోవిందరావు, రామమోహనరావు, కెవిఎన్ రవి, డిపిఓ చంద్రిక, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, డిసిపిలు, ఏసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసుపల్లి

### తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:విశాఖ దక్షిణ నియోజకవర్గం పాతనగరం సముద్రం ఆనుకొని వున్నా లోతట్టు ప్రాంతాలు ముఖ్యంగా 39వార్డ్ ఫెర్రీ రోడ్, చిలకపేట ఏరియాలలో జీవీఎంసీ అధికారులతో సందర్శించి ఎటువంటి పరిణామాలు జగరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలనీ ఆదేశించారు. అందులో భాగంగా... ఫెర్రీ రోడ్ ఏరియాలో యూజీడి సమస్య వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సౌత్ కంప్లైంట్ గ్రూప్ లో వైస్సార్సీపీ నాయకులు తెలియజేయగానే వెంటనే ఎమ్మెల్యే గారు స్పందించి జీవీఎంసీ వాటర్ సప్లై సిబ్బంది తో వెళ్లి సమస్యలు పరిష్కారం చేయాలనీ ఆదేశించారు. అదేవిదంగా ఫెర్రీ రోడ్ లో స్లమ్ లో ప్రతీ ఇంటికి మంచి నీటి కొళాయి వెయ్యాలని కోరారు. ఫ్రీ రోడ్ చివరి భాగంలో పందులు మేపు తున్నారని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు తెలియజేయగానే వెంటనే జోనల్ కమీషనర్ గారితో తగు చర్యులు చేపట్టాలని ఆదేశించారు. కొంతమంది ముస్లిమ్స్ సోదరులు గత కొన్ని సంవత్సరాలనుండి మేరిమాత పండుగ సమయాలలో క్రొవ్వొతులు అమ్ముకొనేందుకు షాప్ ఏర్పాటు చేసుకున్నది పోలీస్ అధికారులు తీసివేశారని తెలియజేయగానే వెంటనే ఎమ్మెల్యే హార్బర్ పోలీస్ స్టేషన్ సీఐ గారితో మాట్లాడి న్యాయం చేయగా వారు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిలకపేట లో డ్రైన్స్ క్లియర్ చేయకపోవుట వలన డ్రైనేజ్ వాటర్ ఫ్లో అవ్వక నిలిచిపోయిన కారణంగా అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైస్సార్సీపీ కార్యకర్తలు తెలియజేయగానే వెంటనే జీవీఎంసీ ఇంజనీరింగ్ సిబ్బంది తో వెళ్లి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిదంగా నూతనంగా డ్రైన్ వర్క్ మంజూరు అయినాకూడా పనులు సదరు కాంట్రాక్టర్ వారు ప్రారంభించలేదని ఏఈ గారు తెలుపగా వెంటనే సంబందించిన కాంట్రాక్టర్ గారితో మాట్లాడి డ్రైన్ వర్క్ వేగవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు %ాఖమీ% చైర్మన్ కొల్లి సిం హాచలం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, బాబ్జి, రాజేష్, అనిల్, ఆది, సచివాలయం కన్వినర్స్, గృహశారదులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను పర్యవేక్షించిన డిప్యూటీ మేయర్ శ్రీధర్



మద్రిపాలెం, మేజర్ న్యూస్: పశ్చిమ నియోజకవర్గం 52వ వార్డు, పాత కరాసాలో నియోజకవర్గ సమన్వయకర్త అడారి ఆనంద్ సారథ్యంలో సుమారు 1.50 లక్షల రూపాయల వ్యాయామంతో మంజూరు కాబడి నిర్మాణ దశలో ఉన్న సి.సి రోడ్లను విశాఖ నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం పర్యవేక్షించారు. తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే మిగిలి ఉన్న అన్ని కాలనీల రోడ్డు పనులను తిరిగి ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్తు ప్రమాదాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

### ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు
### కంట్రోలు రూములు ఏర్పాటు చేశాం
### -పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సియండి, ఈపిడిసిఎల్



విశాఖపట్నం, డిసెంబర్ 04: 'మిచాంగ్' తుఫాను ప్రభావంతో వర్షాలు, గాలుల కారణంగా కలిగే విద్యుత్తు ప్రమాదాలు, అంతరాయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వినియోగదారులకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపిడిసిఎల్) చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి విజ్ఞప్తి చేసారు. ప్రమాదాలు, అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1912 కి తెలియచేయాలని సూచించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంనుంచి ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తు విద్యుత్తు పునరుద్దరణ చర్యలు చేపట్టేందుకు సంస్థ డైరెక్టర్లకు మరియు ఐదు సర్కిళ్ల అధికారులకు అవసరమైన సూచనలు చేస్తున్నారు. తుపాను సహాయక కేంద్రాలకు, హాస్పిటల్లకు తప్పనిసరిగా విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్ల ఎస్ఈలను ఆదేశించారు. తుఫాను ప్రభావానికి తెగిపడే విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని, పరికరాలను, సిబ్బందిని అప్రమత్తంగా, అందుబాటులో ఉంచాలని సూపరింటెండింగ్ ఇంజనీర్లకు సియండి ఆదేశాలిచ్చారు. డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్ రాజమండ్రి సర్కిల్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఏవివి సూర్యప్రతాప్ ఏలూరు సర్కిల్ లో పునరుద్దరణ చర్యల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. కంట్రోలు రూములు ఏర్పాటువినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్తు అంతరాయాల ఫిర్యాదులను, సమస్యలను నమోదు చేసుకునేందుకు ఐదు జిల్లాల్లో కంట్రోలు రూములు ఏర్పాటు చేసామని సియండి పృథ్వీతేజ్ తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, స్తంభాలపైన, లైన్లపైన పడిపోయిన చెట్లు/చెట్లకొమ్మల పట్ల, పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, వాటి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912, వాట్సాప్ చాట్ నెంబర్ 8500001912, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని సియండి విజ్ఞప్తి చేసారు.

కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు

టోల్ ఫ్రీ నెంబర్ 1912కార్పోరేట్ ఆఫీసు 9440816373

శ్రీకాకుళం 9490612633 విజయనగరం 9490610102 విశాఖపట్నం 7382299975రాజమండ్రి 738229996 ఏలూరు 9440902926

పృథ్వీతేజ్ ఇమ్మడి ఐఏఎస్, సియండి, ఈపిడిసిఎల్

# శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోర్కెల తీర్చే కల్పవల్లి శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాల పోస్టర్‌ను సోమవారం ఆశీలుమెట్టలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదీ నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకు మార్గశిర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మార్గశిరమాసోత్సవములు అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఏర్పాట్లు చేసి ఉత్సవములను జయప్రదముగా నిర్వహించాల్సిందిగా ఎమ్మెల్యే వాసుపల్లి సూచించారు. మార్గశిర మాసోత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, దేవస్థానం డిప్యూటీ కమిషనర్ శిరీష, ట్రస్టు బోర్డు సభ్యులు ఎం. ధనలత, బి. అనురాధ, ఎస్. సతీష్, వి. మారుతి ప్రసాద్, ఎస్. సురేష్, జి. ప్రకాష్, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ సంతకాలు స్టాంపు లేని రసీదులు.



జలుమూరు డిసెంబర్ 04 మేజర్ న్యూస్ :జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామపంచాయతీలో పంచాయితీ స్టాంపులేని రసీదులువెలుగులోకి వచ్చాయి. మూడవ కార్తీక సోమవా సందర్భంగా శ్రీమధుకేశ్వరుని దర్శనానికి వివిధ వాహనాలు తో భక్తులు దర్శనానికి వస్తారు వాహనాలు పార్కింగ్ చేసేందుకు గ్రామపంచాయతీ అనుమతితో కాంట్రాక్టర్కు అప్పగిస్తారు. రసీదుల పైన గ్రామపంచాయతీ స్టాంపు వేసి అందజేస్తారు అయితే కొందరు గ్రామపంచాయతీ స్టాంపు లేకుండా అక్రమంగారసీదులు వాహనదారులకి ఇచ్చి ఆ మొత్తాన్ని వారి జేబుల్లో వేసుకుంటున్నారు. ఈ విషయాన్ని పలువురు వాహనదారులు గమనించి విలేకరులకు వెల్లడించారు. పంచాయతీ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది పర్యవేక్షించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## వర్షంలో లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే వాసుపల్లి

### తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గం పాతనగరం పరిధిలోని సముద్రానికి ఆనుకొని వున్న లోతట్టు ప్రాంతాలైన 39వ వార్డు పరిధిలోని ఫెర్రీరోడ్, చిలకపేటల్లో సోమవారం ఉదయం వర్షంలో జీవీఎంసీ అధికారులతో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సందర్శించారు. ఎటువంటి పరిణామాలు జగరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ఫెర్రీ రోడ్ ఏరియాలో యూజీడి సమస్య వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సౌత్ కంప్లైంట్ గ్రూప్ లో వైస్సార్సీపీ నాయకులు తెలియజేయగానే వెంటనే ఎమ్మెల్యే స్పందించి, జీవీఎంసీ వాటర్ సప్లై సిబ్బందితో వెళ్లి సమస్యలు పరిష్కారించాలని ఆదేశించారు. చిలకపేట లో డ్రైన్స్ క్లియర్ చేయకపోవుటంతో డ్రైనేజ్ వాటర్ ఫ్లో అవ్వక, నిలిచిపోయిన కారణంగా అక్కడ నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే వాసుపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు కొల్లి సింహాచలం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజేబఖాన్, వైసీపీ నాయకులు బాబ్జి, రాజేష్, అనిల్, ఆది, సచివాలయం కన్వినర్స్, గృహసారథులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్



**మెలియాపుట్టి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని,యువ ఓటర్ల నమోదుపై బిఎల్ఓలు దృష్టి సారించాలని జడ్పీ సీఈవో ఆర్. వెంకట్రామన్ ఆదేశించారు. ఆయన ఆదివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో మెలియాపుట్టి ప్రాథమిక పాఠశాల మరియు చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాపర ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. బిఎల్ఓలు రిజిస్టర్ లు, క్లెయిములు, దరఖాస్తులను తనిఖీ చేశారు. ఫామ్ 6,7,8 దరఖాస్తులను, స్లిప్పులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడాలన్నారు. మరణించిన ఓటరు కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి, వారి పేర్లను జాబితాల నుంచి తొలగించాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల నుంచి డెత్ సర్టిఫికెట్ తీసుకొని గానీ లేదా పంచనామా నిర్వహించి గాని వారి పేర్లు తొలగించవచ్చని సూచించారు. అలాగే 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో ప్రధానంగా వీటిపైనే దృష్టిసాదించాలని సూచించారు. అలాగే డోర్ టు డోర్ సర్వే ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ప్రతి ఇంటికి బిఎల్ఓలు తప్పనిసరిగా వెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అనామలిస్ కి సంబంధించి, ఒకే డోర్ నెంబరు లో పదిమంది కంటే ఎక్కువ ఉన్న ఓటర్లు, సున్నా లేక తప్పుడు డోర్ నెంబర్లు నమోదైన ఇళ్లకు వెళ్లి తనిఖీ చేసి జాబితాల్లో సరిచేయాలని సూచించారు ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.సరోజినీ, డిప్యూటీ తాసిల్దార్ వి.శంకర్రావు, వీఆర్వో అన్నాజీ రావు, పాల్గొన్నారు.

## టాటా ఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్‌మెంట్ రెడీనెస్ ప్లాన్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్ టాటా ఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్‌మెంట్ రెడీ ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇది టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ హామీనిచ్చే ప్రయోజనాలు ఆకట్టుకునే ఫీచర్‌లతో జీవితాన్ని పూర్తిగా స్వీకరించగలరని నిర్ధారిస్తుందన్నారు. టాటా ఏ ఐ ఏ ఫార్చ్యూన్ గ్యారెంటీ రిటైర్‌మెంట్ రెడీ ప్రధాన మూడు ప్లాన్‌ల నుండి మై పెన్షన్, పార్ట్‌నర్ పెన్షన్ మరియు పార్ట్‌నర్ పెన్షన్ ప్లస్. ప్రతి ఎంపిక వేర్వేరు అవసరాలను అందిస్తుందన్నారు. వెస్టింగ్‌పై 6 శాతం హామీతో కూడిన జోడింపును రిటైర్‌మెంట్ కార్పస్‌ను పెంచండి వెస్టింగ్ అడిషన్: పాలసీ వ్యవధి ముగింపులో ఒకేసారి వెస్టింగ్ అడిషన్‌ను పొందండి, ప్లాన్ యొక్క మొత్తం ప్రయోజనాలను మరింత మెరుగుపరుస్తుంది. ప్రీమియం చెల్లింపు సౌలభ్యం: సింగిల్, లిమిటెడ్ లేదా రెగ్యులర్ ప్రీమియం చెల్లింపు నిబంధనలను ఎంచుకోవడం ద్వారా మీ ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్లాన్‌ను రూపొందించండి. ప్రత్యేక తగ్గింపులు ఉన్నాయని చెప్పారు

## మిచాంగ్ తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

### తాహశీల్దార్లు, ఎంపీడీవోలకు కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశాలు



అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: మిచోంగ్ తుఫాను దూసుకు వస్తు న్నందున జిల్లాలో తాసిల్దారులు ఎంపీడీవోలు ఇతర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. సోమవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ అధికారులం దరూ తప్పనిసరిగా ప్రధాన కార్య స్థావరంలో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని ఎప్పుడు ఏ సంఘటన జరిగినా వెంటనే తనకు తెలియజే యాలని చెప్పారు. ముఖ్యంగా మనుషులు పశువులు మరణించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. పక్కా ఇల్లు కానిచోట పరిస్థితిని పరిశీలించి వారిని తుఫా ను శిబిరాలకు తరలించాలన్నారు. రెండు మూడు రోజులలో డెలివరీ అయ్యే గర్భి ణులను ముందుగానే ఆసుపత్రికి చేరవేయాలన్నారు. మండలాల్లో ఉన్న అధికార యంత్రాంగంతో పాటు సచివాలయాల సిబ్బంది వాలంటీర్లను కూడా అప్రమత్తం చేయాలన్నారు. వృద్ధులు చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రమాదాల సమయంలో అవసరమైన ట్రాక్టర్ జెసిబి పవర్ రంపాలు, తాళ్లు, ఇతర పరికరాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన అరగంటలోగా సహాయం అందాలన్నారు. శిబిరాలలో నిత్యవసరాలు మంచినీరు ఉంచాలన్నారు. విద్యుత్తు స్తంభాలు చెట్లు మొదలైన వాటిపై నిఘా ఉంచాలన్నా రు. సముద్ర తీర ప్రాంతాలకు సందర్శకులు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టం ఎక్కువగా జరగకుండా రైతులకు తగిన సలహాలు ఇవ్వాలన్నారు తుఫాను ముగిసిన తర్వాత, పారిశుధ్యం మెడికల్ క్యాంపులు మొదలైనవి ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయిం ట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, సిపిఓ జి.రామారావు, జిల్లాలోని మండలాల నుండి తాసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపుకు కృషి చేయాలి

### పాతపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ గేదెల చైతన్య



**మెలియాపుట్టి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మద్రిపాడు పంచాయితీలోని జలక లింగపురం గ్రామంలో సర్పంచ్ రవ్వల అనురాధ గణపతిని కలిసి పంచాయతీలో జనసేన టిడిపి సంయుక్తంగా కార్యక్రమలను ముమ్మరం చేసి నియోజవర్గంలో గెలుపుకు కృషి చేయాలని పాతపట్నం నియోజవర్గం జనసేన ఇంచార్జ్ గేదెల చైతన్య సూచించారు. స్థానిక మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించి నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ముకుందపురం పంచాయతీ కాపు ముకుందపురం గ్రామంలో గ్రామస్తులతో జనసేన పార్టీ మరి టిడిపి పొత్తు పెట్టుకున్న ఆ గ్రామంలో ఇంచార్జ్ గేదెల చైతన్య అక్కడ మహిళల తో టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో ని వివరించడం జరిగింది. అలాగే మూల ముకుందపురం సవర ముకుందపురం గ్రామాల్లో ముమ్మర పర్యటన చేశారు. గొడ్డ, గ్రామంతో పాటు పద్ద పంచాయతీలు పద్ద గ్రామంలోని టిడిపి, జనసేన పార్టీ నాయకుల్ని కలిసి భవిష్యత్ కార్యక్రమం గూర్చి టిడిపి ఉమ్మడి ప్రభుత్వం స్థాపించేందుకు అహర్నిశలు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం దీనబందుపురం గ్రామంలో హరిపురం రామారావు ప్రమాదంలో కాలు విరిగిపో వడంతో ఆయన హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ ఇంటి వద్ద వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, సవాలాపురం చంటి, చింతల ప్రశాంత్, లక్ష్మీపురం కిరణ్, సవర రామమూర్తి, గేదె లక్ష్మి, ఆసరి హేమావతి, అర్జున్, మాణిక్యం శ్రీను, చక్రపాణి మజ్జి, రానా జనార్దన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మౌనం కూడా విజయ సోపానమే

**కొయ్యూరు, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఒక మేధావి మౌనం ఒక రాష్ట్ర భవిష్యత్తును మార్చిన సంఘటన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా నిరూపితమైందని మండల తెదేపా నేతలు పేర్కొన్నారు. కొన్నిసార్లు యుద్ధం గెలవాలంటే శత్రువుని చంపడం ఓడించడమో కాదని కొన్నిసార్లు మౌనంగా ఉండటం కూడా విజయానికి నిదర్శనమే అని తెదేపా జాతీయ అధ్యక్షుడు అధినేత చంద్రబాబు నిరూపించారని తెలియజేశారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీ లేకుండా మౌనం ద్వారానే విజయం సాధించవచ్చు అని నిరూపించడం అభినందనీయ మన్నారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా వార్ వన్ సైడ్ అవుతుందని తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ అధికారాన్ని దక్కించుకుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాడేరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో తెదేపా విజయం తథ్యమని భీమా వ్యక్తం చేశారు. తెదేపా విజయానికి జనసేన తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు సమిష్టిగా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిబాబు మాజీ జెడ్పిటిసి శ్రీరామ్మూర్తి ఐటీడీపీ ఇన్చార్జి కురుజు శ్రీనుబాబు మాజీ ఎంపీటీసీ శివరామరాజు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి చిరంజీవి భీమరాజు దేవుడు చంద్రరావు రాజబాబు తదితర పలువురు పాల్గొన్నారు.

## విశాఖలో స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ రెండు కొత్త ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌ల ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: భారతదేశపు మొట్టమొదటి లైవ్ పాప్సికల్ కాన్సెప్ట్ డెజర్ట్ కేఫ్ అయిన స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ విశాఖపట్నంలో బీచ్ రోడ్, ద్వారకా నగర్ రెండు చోట్ల కొత్త ఫ్రాంచైజ్ అవుట్‌లెట్‌ల ప్రారంభించింది. బీచ్ రోడ్ ఫ్రాంచైజీ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ, చమర్థి ఇన్‌ఫ్రా ఎండి జయ లక్ష్మి ఏజెన్సీస్ చైర్మన్ ఎం హనుమంత రావు, ఎంకెఎస్ అసోసియేట్స్‌లో న్యాయవాది ఎం. సత్య వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ వ్యవస్థాపకుడు డైరెక్టర్ గగన్ ఆనంద్ మాట్లాడుతూ, "విశాఖపట్నంలో ప్రత్యేకంగా బీచ్ రోడ్ ద్వారకా నగర్‌లోని శక్తివంతమైన ప్రదేశాలలో మా కొత్త శాఖలతో ఈ నగరంలో ప్రజలకు స్వీట్లు డెజర్ట్‌ల పట్ల ఉన్న ప్రగాఢమైన ప్రేమ మా దృష్టికి సరిగ్గా సరిపోయేలా చేస్తుందన్నారు.

# తుఫానుపై కంట్రోల్ రూంల ఏర్పాటు

విజయనగరంబ్యూరో డిసెంబరు 04 :(మేజర్ న్యూస్)జిల్లాలో తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు, డివిజన్ స్థాయిల్లో ఇరవై నాలుగు గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. తుఫానుకు సంబంధించి ఎక్కడ, ఎలాంటి నష్టాలు సంభవించినా యీ కంట్రోల్‌రూంకు తెలియజేయవచ్చన్నారు. మంగళవారం తుఫాను తీరాన్ని దాటే అవకాశం వున్నందున జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతోపాటు పెనుగాలులు వీచే అవకాశం వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూంను 08922 - 236947 ల్యాండ్‌లైన్ ఫోన్ నెంబరుతోవిజయనగరం ఆర్.డి.ఓ. కార్యాలయంలో 0892- 276888 నెంబరుతోచీపురుపల్లిలో 9121735703 మొబైల్ నెంబరుతో

# తుఫానుపట్లరైతులు అప్రమత్తంగాఉండాలి



గరుగుబిల్లి,డిసెంబరు4,మేజర్ న్యూస్:తుఫాను పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా వరి పంట కోతలను వాయిదా వేసుకో వాలని మం డల పరిధిలోని రావివలస తది తర గ్రామాల్లో సోమవారం మం డల అధికారులు దండోరా వేయించారు. కోసిన వరి పంటలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.తుఫాను ప్రభావం కారణంగా ఈదురు గాలులు వేస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అదే విధంగా ఆయా గ్రామాల్లోని ధాన్యం బస్తాలను రైస్ మిల్లు లకు తరలించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి, ఈవోపీఆర్ డి ఎల్ గోపాలరా వులు పేర్కొన్నారు.తుఫాను తగ్గేంతవరకు రైతులు వ్యవసా య పనులను వాయిదా వేసు కోవాలని కోరారు. ఈకార్యక్ర మంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశికుమార్ తదితరులు ఉన్నారు.

### లోకం మాధవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరిక



పూసపాటిరేగ డిసెంబర్4(మేజర్ న్యూస్):పూసపాటి రేగ మండలం రెల్లివలస గ్రామానికి చెందిన 75 కుటుంబాలు నెల్లిమర్ల నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త లోకం మాధవి ఆధ్వర్యంలో సోమవారం జనసేన పార్టీలో చేరారు.ప్రస్తుత పాలనతో విసిగిపోయి జనసేన పార్టీ రావాలి, పవన్ కళ్యాణ్ అధికారంలోకి రావాలి, ప్రజలకు మంచి జరగాలి పేదోడికి న్యాయం జరగాలి అని పూసపాటిరేగ మండలం రెల్లివలస గ్రామానికి చెందిన సుమారు 75 కుటుంబాల గ్రామప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సిద్ధాంతాలు నచ్చి చేరారు. లోకం మాధవి వారికి జనసేన కండువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.

# కరూర్ వైశ్యాబ్యాంకు ఐదు వాటర్ ఫిల్టర్స్ వితరణ




విజయనగరంబ్యూరో డిసెంబరు 04 :(మేజర్ న్యూస్) కార్పొరేట్ సామాజిక బాధ్యతా కార్యక్రమంలో కరూర్ వైశ్యా బ్యాంకు ఐదు అల్ట్రా వాటర్ ఫిల్టర్లను, సోమవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశింది. మొత్తంగా సుమారు రూ.94,400 విలువ చేసే ఈ ఐదు ఫిల్టర్లలో నవోదయ పాఠశాలకు 3, అటవీశాఖ ఆధ్వర్యంలోని నగర వనానికి ఒకటి, చీపురుపల్లి బాలుర హాస్టల్‌కు ఒకటి కేటాయించారు. ఈ వితరణ కార్యక్రమంలో సిపిఓ పొదిలాపు బాలాజీ, ఎల్‌డిఎం ఎ.శ్రీనివాసరావు, నాబార్డు డిడిఎం నాగార్జున, కరూర్ వైశ్యాబ్యాంకు ఎజిఎం ఎన్.రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రఘురాజు పాదయాత్ర కు కోలగట్ల వీరభద్రస్వామి సంఘీభావం



విజయనగరం టౌన్ డిసెంబర్ 4(మేజర్ న్యూస్): ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ఎన్నికవ్వాలని కోరుకుంటూ తలపెట్టిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తలపెట్టిన పాదయాత్రకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు తిరుపతి వరకు చేపట్టిన పాదయాత్ర ఒంగోలుకు చేరడంతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అక్కడకు చేరుకొని రఘురాజుకు అభినందనలు తెలిపారు. ఎంతో సాహసోపేతమైన తిరుమల పాదయాత్రకు ఉపక్రమించడం రఘురాజు గొప్పతనం అని అన్నారు. ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దయ వల్ల ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్ రెడ్డి గెలుపొందుతారన్న ధీమాను వ్యక్తం చేశారు.

# రావివలసలోసంక్షేమ పథకాలబోర్డుఆవిష్కరణ

## ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు




గరుగుబిల్లి,డిసెంబరు4, మేజర్ న్యూస్: పార్టీలక తీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దని మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు అన్నారు. మండ ల పరిధిలోని రావివలస గ్రామ ములో సోమవారం మాన మ్మకం నువ్వే జగనన్న కార్య క్రమంలో భాగంగా గ్రామ సచి వాలయాల పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన సంక్షేమ పథకా ల బోర్డు ఆవిష్కరణతో పాటు జెండాను ఎగురువేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ రామా రావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అందించలేని సంక్షేమ పథకా లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. అలాంటి నాయకుడు సీఎంగా ఉంటే ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉంటుందన్నారు.ఇచ్చిన మాట కన్నా ఎక్కువ సంక్షేమ పథకా లు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుం దన్నారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, తోటపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మద్రాపు సత్యనారాయణ, ఎంపీడీవో జి పైడితల్లి,మండల ఈవోపీఆర్ డి ఎల్ గోపాల రావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంట్రెడ్డి శంక ర్రావు, ముదిలి గౌరునాయుడు, నేరడుబిల్లి జనార్ధననాయు డు, మండల మహిళా సమాఖ్య గంట లక్ష్మి,మండల సచివాలయాల కన్వీనర్ బాణాల సురేష్, గ్రామపం చాయతీ కార్యదర్శి రంభ శశికు మార్, గ్రామ సచివాలయాల ఎంఎల్ఓ పెరుమాళ్ళ వాసు ఆచా రి,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను వల్ల పంటనష్టం జరగకుండా చూడాలి




విజయనగరం బ్యూరో డిసెంబరు 4, మేజర్‌న్యూస్:బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ఏ.పి.తీరం వైపు దూసుకువస్తున్న దృష్ట్యా కోస్తా జిల్లాల్లో ప్రాణనష్టం జరగకుండా ఆయా జిల్లా కలెక్టర్‌లు అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. వ్యక్తులతో పాటు పశు వుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం ఉదయం మించౌంగ్ తుఫాను ఏపి తీరాన్ని బాపట్ల వద్ద దాటే అవకాశం వుందని తుఫాను హెచ్చరికల కేంద్రం సూచనలు చేస్తున్న దృష్ట్యా కోస్తా ప్రాంతంలోని అన్ని జిల్లాల కలెక్టర్‌లు అప్రమత్తంగా వుంటూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను సహాయక చర్యలపై ముఖ్యమంత్రి సోమవారం జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు.

# జగనన్నకు చెబుదాంకు 137 వినతులు డి.ఆర్.ఓ అనిత

విజయనగరం బ్యూరోడిసెంబరు 04 : (మేజర్ న్యూస్ )జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనితతో పాటు డిప్యూటీ కలెక్టర్‌లు బి.సుదర్శన దొర, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల తదితరులు వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కారం కోసం పంపించారు. జగనన్నకు చెబుదాంకు మొత్తం 137 వినతులు అందగా వీటిలో రెవిన్యూ శాఖకు సంబంధించి 103, డి.ఆర్.డి.ఏ.కు 02, గ్రామ, వార్డు సచివాలయాల విభాగానికి, జిల్లా పంచాయతీ విభాగానికి 12 వంతున, గృహనిర్మాణ శాఖకు 03, మునిసిపల్ శాఖకు 02, వైద్య ఆరోగ్యశాఖకు 04, జిల్లా పంచాయితీ శాఖకు 10 వినతులు అందాయి. ఆయా శాఖలకు అందిన వినతులను సకాలంలో అర్జీదారుల సంతృప్తిమేరకు పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.



# ఐదు మోటారు సైకిళ్ళు స్వాధీనం

## వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు



విజయనగరం క్రైమ్, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్): వన్ టౌన్, విజయనగరం రూరల్, జామి పోలీసు స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన ఐదు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు సోమవారం తెలిపారు.ఈ కేసులో చట్టంతో సంఘర్షణ పడుతున్న బాలుడిని అదుపులోకి తీసుకొని విచారించగా, ఆ బాలుడు ఇచ్చిన సమాచారం మేరకు విజయనగరం పట్టణంలో చోరీకి గురైన మూడు మోటారు సైకిళ్లు, జామి స్టేషను పరిధిలో చోరీకి గురైన ఒక మోటారు సైకిల్ ను,విజయనగరం రూరల్ పీఎస్ పరిధిలో చోరీకి గురైన మరో మోటారు కె అధికారులను, సిబ్బందిని సిఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు వి అశోక్ కుమార్, రామహనేష్, నరేష్, హెచ్.సి.అచ్చి రాజు పాల్గొన్నారు

# తిరుమల ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స.

విజయనగరం టౌన్ డిసెంబర్ 4(మేజర్ న్యూస్ ):పట్టణంలోని తిరుమల ఆసుపత్రిలో గాల్ బ్లాడర్ కు సంబంధించి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించామని డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ వెల్లడించారు. సోమవారం ఉదయం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రం ధమన్జోడికి చెందిన పూల్ కుమారి దేవి (69) తీవ్రమైన కడుపు నొప్పితో నవంబర్ 29న ఆసుపత్రిలో చేరారన్నారు. దీర్ఘకాలికంగా కడుపునొప్పి,అజీర్ణం తదితర ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపిందన్నారు. ఈమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా గాల్ బ్లాడర్ (పిత్తాశయం) 17 సెంటీమీటర్లు పొడవు, ఐదు సెంటీమీటర్ల వెడల్పు వరకు పరిమాణం పెరిగి అందులో 100కు పైగా రాళ్లు ఏర్పడినట్లు ఆమె కోలె లిథియాసిస్ అనే వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించమన్నారు. ఆమెకు లేపరో స్కోపిక్ ద్వారా కోలెసిసెక్టమీ అనే శస్త్ర చికిత్స చేశామన్నారు. ఈ మహిళ కడుపులో నుండి వందకు పైగా రాళ్లను తీసివేయడంతో పాటు పాడైన గాల్బ్లాడర్ ను తొలగించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స తర్వాత ఆ మహిళ పూర్తిగా కోలుకున్నారని వివరించారు. ఆమెకు కొంతకాలం క్రితం క్యాన్సర్ చికిత్స శస్త్ర చికిత్స, కీమో థెరపీ జరిగినప్పటికీ



విజయవంతంగా గాల్ బ్లాడర్ తొలగింపు ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. రిస్కుతో కూడుకొని ఉన్న ఈ శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ తిరుమల ప్రసాద్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా శాఖకు చెందిన పలువురు వైద్యులు అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుమల ఆసుపత్రి డాక్టర్ మహేష్, సెంటర్ హెడ్ పద్మ కుమార్, బాధిత మహిళ కుమారుడు పీకే మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలో చెప్పండి



గరుగుబిల్లి,డిసెంబర్ 4, మేజర్ న్యూస్: వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత నాలుగున్న రేళ్ళలో సాధించిన విజయా లను ఇంటింటికి ప్రచారం చేయాలని, గతప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను స్పష్టంగా చెప్పాలని అదేవి ధంగా ప్రతిపక్ష పార్టీల ఆరోప ణలను ఈ విజయాలతోనే గట్టిగాతిప్పి కొట్టాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల పరిధిలోని రావివలస గ్రామం లో సోమవారం ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగనన్న కార్య క్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు సచివాలయాల పరిధిలో నిర్వ హిస్తున్న కార్యక్రమంలో గ్రామ సచివాలయాల కన్వీన ర్లు, గృహసారధులు, సర్పంచు లు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్య కర్తలతో కలసి ఆయా వీధుల్లో పర్యటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలపై ప్రజలకు తెలియజేశారు. అదే విధము గా కార్యక్రమం నిర్వహించిన రోజున ప్రచారం కు అవసర మైన సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో ప్రచారం చేయాలని నాయకులు, కార్యకర్తలకు తెలియ జేశారు. అదేవిధంగా గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు తమ శక్తి వంచన లేకుండా పని చేయాలని కోరారు.మంచి సుపరిపాలన అందిస్తున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవ స్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పరిపాలన తీసుకువెళ్లిన ఘన త ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ రామారావు,జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్స అప్పుడు,తోటపల్లి ఆలయాల ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మద్రాపు సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు గంట తాతబాబునాయు డు, గుంట్రేడ్డి శంకర్రావు,గుంట్రె డ్డి రాంబాబు, మండల సచివా లయాల కన్వీనర్ బాణాల సురేష్ , సచివాలయాల ఎం ఎల్ వో పెరుమాళ్ళ వాసుఆచా రి,తదితరులు పాల్గొన్నారు.

## సూర్య విజయనగరం

## తాగునీరుపైప్రత్యేకదృష్టిపెట్టిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు



గరుగుబిల్లి,డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: తుఫాన్ ప్రభావం కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా ఉం దేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు రక్షిత మంచి నీటి పథకాల్లో త్రాగు నీరు నిల్వ చేయడం జరిగిందని మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ గోపి గౌరీ శంకర్రావు తెలిపారు.ఈమేరకు సోమవారం మండల పరిధిలో నిఉద్దవోలు,సన్యాసిరాజు పేట,పెదగుడబ తదితర గ్రామా ల్లో త్రాగునీరు, పారిశుధ్యంపై గ్రామపంచాయతీ కార్యద ర్శులు అడ్డూరి లలిత కుమారి తదితర కార్యదర్శులతో తుఫా ను కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై మాట్లాడారు. ముందుగాఆయా గ్రామాల్లోని రక్షిత మంచి నీటి పథకాల్లో క్లోరినేషన్ చేయిం చడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం రక్షితమంచి నీటి పథకాల్లో పూర్తిస్థాయిలో త్రాగు నీరు నిలువ చేశామని వెల్లడిం చారు. తుఫాన్ కారణంగా ఆయా గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేలా ముందు జాగ్రత్తలు తీసుకోవ డం జరిగిందని జె ఇ గౌరీశంకర రావు తెలిపారు.

## పాఠశాలలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం



గరుగుబిల్లి,డిసెంబర్4, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా ప్రభుత్వం పాఠశాలలకు సెలవు ప్రకటించింది.ఈమేరకు పాఠ శాల విద్యా శాఖ కమిషనర్ సురేష్ కుమార్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. తుఫాన్ కారణంగా మండల పరిధిలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం సెలవు ప్రకటించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు తెలిపారు.తుఫాను ప్రభావం కారణంగా ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పాఠశాలలకు సెల వులు ప్రకటిం చడం జరిగిందని తెలిపారు. తుఫాన్ కారణంగా విద్యాశాఖ అధికా రుల ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం వరకు సెల వు ప్రకటించడం జరిగిందని గరుగుబిల్లి శ్రీ సాయినికేతన్ హై స్కూల్ ప్రధా నోపాధ్యాయు లు రొంపిల్లి ఉదయకిరణ్, పాఠ శాల యాజమాన్యం చిగురు వలస లీలాప్రసాద్,పెద్దింటి శ్రీధర్, పక్కిసదాశివరావు, పెదరెడ్డి శ్రీనివాసరావునా యుడులు తెలిపారు.

## శివనామస్మరణతోమార్మోగిన శివాలయాలు



గరుగుబిల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పరిధి లోని ఆయా గ్రామాల్లోని శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభిషేక ముల తో పాటు ప్రత్యేక పూజ లు నిర్వ హించారు. ఆయా గ్రామా ల్లోని శివాలయాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని శివ్వా%శీ% గ్రామంలోని పవిత్ర నాగావళి నది తీరమున ఉన్న శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం,నాగూరు గ్రామంలోని శ్రీ చంద్రశేఖర స్వామిఆలయం,అదే విధముగా గరుగుబిల్లి, రావుపల్లి,రావివలస, తోటపల్లి, పెద్దూరు,గొట్టివలస,తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యే క పూజలు నిర్వ హించారు. గరుగుబిల్లి గ్రామంలోని శ్రీ అమ రేశ్వర స్వామి ఆలయంలో కొత్త కోట శ్రీధర్, కొత్తకోట రామమూ ర్తి,పట్నాన వసంత కుమార్ లు భక్తులకు ప్రసాదమును పంపిణీ చేశారు.

## మూడు లీటర్లు నాటు సారాతో పట్టుబడ్డ వ్యక్తి పై కేసు నమోదు



కొత్తవలస డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో నాటు సారా పై ఎస్సీబీ పోలీసులు దాడులు మూడు లీటర్లు నాలుగు సార్లు తో వ్యక్తి అరెస్టు వారు అందించిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అయిన యస్. వెంకట రావు వారి ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్సై నరేంద్ర తన బృందంతో సోమవారం మండలంలోని జొడుమెరక, తమన్నమెరక, అప్పన్నదొర పాలెం గ్రామాలలో విస్తృత దాడులు నిర్వహించగా జోడుమెరక గ్రామం లో జోడు రామకృష్ణ అనే వ్యక్తి 03 లీటర్ ల నాటుసారా తో పట్టుబడగా సదరు వ్యక్తిని యస్.ఈ. బీ. పోలీసులు అదుపులోనికి తీసుకొని రిమాండ్ కి తరలించడం ఎస్సై నరేంద్ర తిరుపారు . అలాగే నాటుసారా తయారీ అమ్మకపుదారులపై కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్ స్పెక్టర్ పి.నరేంద్ర కుమార్ తెలిపినారుదాడుల్లో పి. నరేంద్ర కుమార్. ఎస్.ఐసిహెచ్. సంతోష్ కుమార్.ఇ.సి జి. మనోజ్ కుమార్.ఇ.సిపి. వి. వి. సత్యనారాయణ ఇ. హెచ్. సి ఇంటిలిజెన్స్ వింగ్ విజయనగరంపాల్గొన్నారు

## గోమంగిలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు అవస్థలు

### బస్ షెల్టర్ నిర్మించాలని మాజీ జెడ్పిటిసి కొంత సూర్యనారాయణ డిమాండ్.



**పెదబయలు, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగి జంక్షన్ వద్ద బస్ షెల్టర్ లేక ప్రయాణికులు వర్షా కాలంలో మరియు ఎండలకు నానా అవస్థలు పడుతున్నారని, అధికారులు ప్రభుత్వం తక్షణమే స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పిటిసి కొంత సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో గోమంగి గ్రామం వరకు బస్సు వచ్చేదని, గ్రామంలో బస్సు రాకపోవడం వలన జంక్షన్ నుండి బస్సు తిప్పడం వలన కిలోమీటర్ దూరం బస్సు దిగి నడవవలసిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు గోమంగి, కుమ్మర వీధి, పంగలం వన్నాడ, ఉబలగరువు సావడి మామిడి 5 6 గ్రామాల ప్రజానికం ప్రయాణికులు లగేజ్ లతో నరకయితన పడుతున్నారని తెలిపారు. అధికారులు ప్రభుత్వం తక్షణమే స్పందించి గోమంగి జంక్షన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గోమంగి గ్రామం వరకు వరకు బస్సు నడిపించాలని గ్రామస్తులు కోరారు.

## పవన్ ఓటమి ప్రభావం ఏపీలో ఉండదు

### మాజీ ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** తెలంగాణలో జనసేన పార్టీ ఓట మి ప్రభావం ఆంధ్రప్రదేశ్లో ఉండదని చోడవరం మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు దీమా వ్యక్తం చేశారు తెలంగాణ ఎన్నికల ఫలితాలు పై ఆయన సోమవా రం మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తె లంగాణలో పోటీ చేసిన ఎనిమిది స్థానాల్లో ఓటమి పాలైనప్పటికీ తాము జనసేనతో పొత్తు వడంబడకే కట్టుబడి ఉంటామన్నారు. ఇదే విషయాన్ని తమ పార్టీ అనంతరంగిక సమావేసములో పలువురు అభిప్రాయ పడ్డారని వివరించారు. తమ అధినేత కష్టకాలంలో ఉన్నప్పుడు రాజమండ్రి సెంట్ర ల్ జైలుకు వచ్చి పరామర్శించడమే కాక అధికార గర్వంతో మి డిసిపడుతున్న జగన్మోహన్ రెడ్డిని ఓడించుటకు జనసేన తెలుగుదేశం కలిసి పనిచేయాలని కోరి న పవన్ కళ్యాణ్ తమకు అప్పుడు అన్నారు కష్టకాలంలో అండగా ఉన్నవారే నిజమై న స్నేహితులని రాజకీయాల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం అన్నారు స్నేహ బంధం శాశ్వతం అయినందున రానున్న ఎన్నికలలో ఇరువురం కలిసే పోటీ చేస్తా మని స్పష్టం చేశారు జనసేన ఓటు బ్యాంకుతో తమకు సంబంధం లేదని చెప్పారు 2014 ఎన్నికలలో బే షరతుగా తమ పార్టీ విజయానికి ప్రచారం కూడా పవన్ కళ్యాణ్ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఎన్నికలలో గెలుపు ఓటమి లు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయన్నారు. ఈ దృష్ట్యా తెలంగాణ లో పవన్ ఓటమికి ఆంధ్రాలో రెండు పార్టీల పొత్తుకు ముడి పెట్టబోమని ఆయన తెలిపారు.

## మానవత్వం చాటుకున్న గ్రామ వాలంటరీ



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో కేంద్రం బుచ్చయ్య పేట సచివాలయం పరిధిలో అయితంపూడి గ్రామానికి సంబంధించిన పెదిరెడ్ల కొండమ్మ విశాఖపట్నం పినాకిని హాస్పిటల్ లో అనారోగ్యంతో వైద్యం పొందుతున్నారు. ఆమెకు డిసెంబర్ నెల కు సంబంధించిన పెన్షన్ స్థానిక గ్రామ వాలంటరీ అయితిరెడ్డి నాగమణి సోమవారం విశాఖపట్నం వెళ్లి పెన్షన్ అందజేసి మానవత్వం చాటుకుంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ ఆమెను అభినందించారు. అలాగే గ్రామంలో ఉన్న వాలంటరీ లందరు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలో ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. మేజర్ సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక సర్పంచ్ మరియు కార్యదర్శిగా నా దృష్టికి తీసుకొస్తే నేను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## సమగ్రసర్వే చేసి దళితుల భూస మస్యను పరిష్కారం చేయాలి




**గరుగుబిల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** శివ్వాం గ్రామదళితుల భూ సమస్య పరిష్కారం చేయా లని డిమాండ్ చేస్తూ సోమ వారం మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ధర్నాను ఉద్దేశించి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు రెడ్డి వేణు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ ఈశ్వరరావు మాట్లాడుతూ దళితుల భూ సమస్య పరిష్కారం చేయాలని 36 గంటలు ధర్నా కార్యక్రమంను చేపడుతున్నామన్నారు. శివ్వాం దళితులు 14 మందికి ప్రభుత్వం 22 ఎకరాలు డి పట్టాలు ఇవ్వడం జరిగింద న్నారు. అయితే ఆ భూమిని దళితులు సాగు చేసుకుంటు న్నారన్నారు. దశాబ్దాలు గడిచిన తర్వాత శివ్వాములో కొంత మంది పెత్తందారులు దళితులు భూమిపై పడి దళితుల భూమి ని దౌర్జన్య ఆక్రమించు కున్నా రన్నారు.కోర్టులో తమకు అను కూలంగా భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నదని దళితుల ను నమ్మించి నాటకమాడి మోసం చేశారన్నారు.కానీ దళితులకు ఇచ్చిన భూమికి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న భూమికి సంబంధం లేద న్నా రు.అయినప్పటికీ రెవెన్యూ అధికారులు అదే ఇదే అని నాటకం ఆడుతున్నారన్నారు. ప్రభుత్వ%శీ% సమగ్ర భూసర్వే జరిపి ఎవరు భూమిపై వారికి హక్కులు స్థిరపరుస్తున్న సమ యంలో వన్ బి, అడంగల్ అన్ని హక్కులు ఉన్న ఈభూ మికి హద్దులు ప్రకారం సర్వే చేసి ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా మని పేర్కొన్నారు. ఈమేరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 36 గంటలు ధర్నా చేపడుతున్నా మన్నారు.ఇప్ప టికైనా భూ సమస్య పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి యమ్మల మన్మధ రావు, ఎల్లయ్య, లక్ష్మణరావు, శివ,అప్పల స్వామి, సింహాచలం,నాని, తదితరులు పాల్గొన్నారు.

## జోరు వానలోనూ కొనసాగిన అన్నసమారాధన



**మునగపాక, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** తుఫాను కారణంగా జోరు వానలు కురుస్తున్నా కార్తీక మాసం సందర్భంగా దేవాలయాల్లో కొనసాగుతున్న అన్న సమారాధనలు కొనసాగాయి. వెంకటాపురం గ్రామంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి సన్నిధిలో కార్తీకమాసం ప్రారంభం నుండి 30 రోజులు పాటు జరిగే అన్న సమారాధనలో భాగంగా సోమవారం కూడా కొనసాగాయి. సర్పంచ్ సుందరపు తాతాజీ వర్షం కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మునగపాక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలోనూ, తిమ్మరాజుపేట అయ్యప్ప స్వామి దేవాలయంలోనూ అన్న సమారాధనలు కొనసాగాయి. టి సిరసపల్లి వీరభద్ర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం మూడో సోమవారం జరిగే అన్న సమారాధన కార్యక్రమాన్ని వర్షం కారణంగా శనివారంకు వాయిదా వేశారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం పట్ల సంబరాలు



**రావికమతం, డిసంబర్ 4, మేజర్‌న్యూస్:** ఐదు రాష్ట్రాల అసంబ్ల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గల్లా రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు మండలంలో గుడ్డిప గ్రామంలో సోమవారం కార్యకర్తలు గ్రామస్తులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ. మధ్యప్రదేశ్ లో అధికారం నిలబెట్టుకోగా రాజస్థాన్ చత్తీస్ ఘాడ్ లో కాంగ్రెస్ నుంచి అధికారాన్ని స్వాధీనం చేసుకోవడం రాబోయే ఎన్నికలకు శుభసూచకం అన్నారు. తెలంగాణలో కూడా ఓటు షేర్ పెరిగిందని గతంలో ఒక్క సీటు కే పరిమితమైన తాము ప్రస్తుతం ఎన్నికల్లో ఎనిమిది సీట్లు సాధించుకున్నామన్నారు రాబోయే ఎన్నికల్లో ఇదే జోష్ తో ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్తీక వనభోజనాలు వాయిదా వేసుకోవాలి

### కొత్తకోట ఎస్ఐ లక్ష్మణరావు



**రావికమతం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** తుఫాన్ ఉధృతమవుతున్నందున కార్తీక మాస వనభోజనాలు వాయిదా వేసుకోవాలని కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు సోమవారం ప్రకటనలో కోరారు కళ్యాణ పులోవ బొమ్మలమ్మ జోన్ లకు కార్తీక వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీ కాగా ప్రస్తుతం ఎదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపోయే ప్రమాదం ఉందని వాగులు వంకలు పొంగిపోయే అవకాశం కూడా ఉందన్నారు ఈ కారణంగా వన భోజనాలు వాయిదా వేసుకోవాలని తెలిపా రు. అతి ముఖ్యమైన పనులు ఉంటేనే ఇంటి నుంచి బయటకు రావాలని పేర్కొ న్నారు తుఫాన్ తగ్గేవరకు శిథిలావస్థలో ఉన్న ఇళ్ళను వదిలి బంధువుల ఇంటికి వెళ్లాలని తెలియజేశారు. విద్యుత్ స్తంభాలు పక్కకు వెళ్లవద్దని వర్షానికి తడవ కుండా ఉండేందుకు చెట్లు కిందకు వెళ్ళరాదని వివరించారు.

## నైరెడ్ వార్షిక నివేదిక విడుదల



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** రాజాంకు చెందిన నైరెడ్ (నాగావళి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ ఎంటర్ ప్రెన్యువర్‌షిప్ డెవలప్‌మెంట్) 2022-23 వార్షిక కార్యక్రమాల నివేదికను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. శిక్షణా కార్యక్రమాలను వేగవంతం చేసి, యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఓ పి.బాలాజీ, ఎల్‌డిఎం ఎ.శ్రీనివాసరావు, నాబార్డు డిడిఎం టి.నాగార్జున, నైరేడ్ డైరెక్టర్ ఎం.రాజేష్, యుబిఐ డిప్యూటీ రీజనల్ హెడ్ టి.మాధురి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో కోతకు గురైన తీరం..ఎగిసిపడుతున్న అలలు



**నక్కపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో సముద్ర తీరంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. నక్కపల్లి మండలంలో సముద్రతీరంలో కడలి కెరటాలు ముందుకు రావడంతో తీరం కోతకు గురైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి పెద్ద ఎత్తున కెరటాలు ఎగిసిపడుతున్నాయని మత్స్యకారులు తెలిపారు. రాజయ్యపేట,బంగారమ్మపేట,డి.ఎల్.పురం,తీనార్ల గ్రామాలలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లడం మానేశారు. అలలు ఎగసి పడుతున్నాయి. సోమవారం ఉదయం నుంచి నక్కపల్లి, ఎస్ రాయవరం మండలాల్లోని తీరగ్రామాల్లో కడలి కెరటాలు హెూరెత్తుతున్నాయి. దీంతో తీర ప్రాంతమంతా నిర్మానుష్యంగా కనబడుతోంది. ఇప్పటికే మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్ళవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. తుఫాను తీరం దాటే సమయంలో కెరటాల ఉధృతి మరింత ఎక్కువగా ఉంటుంది.సుమారు 20 మీటర్లు ముందుకు సముద్రపు కెరటాలు వచ్చాయి. దీంతో కొంతమేర తీరం ఒడ్డు కోతకు గురైంది.

## యువతకు అధిక ప్రాధాన్యత

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



**గొలుగొండ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. సోమవారం గొలగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలో యువతతో విజయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా టీడీపీ పార్టీ మొదటి నుంచి యువతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తెలంగాణలో కేసీఆర్ ని ఏ విధంగా ఓడించారో అంతకంటే దారుణంగా ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపుతారన్నారు. వైసిపి హయాంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన 15 మంది యువకలు టీడీపీలో చేరారు. వీరిలో గ్రామ వలంటీర్ గణేష్ కూడా ఉండటం విశేషం. వీరందరికి విజయ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిటికెల తారకవేణుగోపాల్, మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, తెలుగు యువత ప్రెసిడెంట్ కర్రి నాయుడు, నాగాపురం మాజీ సర్పంచ్ కొలగాని రామారావు, పాత కేడిపేట నుంచి పందిరి రమణ, ముచ్చల బుజ్జి, సూర్యప్రకాష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



**మాకవరపాలెం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మతిస్థిమితం లేని మహిళ మృతి చెందింది. మాకవరపాలెం ఆంధ్రా బ్యాంక్ ఎదుట ఆదివారం రాత్రి గుర్తు తెలియని కార్ మతి స్థిమితం లేని మహిళను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. మరణించిన మహిళ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎం.వి.ఆర్ యువసేన నేతృత్వంలో గంగాదేవిపేటలో మహిళా సమ్మేళన కార్యక్రమం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముత్యాల సతీష్ బాబు, ముత్యాల రాజేష్ బాబు

**మునగపాక, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలోని యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం గంగదేవిపేట గ్రామంలో ఎం వి ఆర్ యువసేన నేతృత్వంలో మహిళా సమ్మేళనం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ ముల్లేటి దేవి చంద్ర తో పాటు ఆ గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.దీనికి ముఖ్య అతిథులుగా ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు తనయులు ముత్యాల రాజేష్ బాబు,ముత్యాల సతీష్ బాబు పాల్గొన్నారు. ముత్యాల ఇండస్ట్రీస్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) సేవలు అమోఘమని స్థానిక మహిళలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. నిత్యవసర వస్తువులను ముత్యాల సతీష్ - రాజేష్ ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్యాల సతీష్ బాబు, రాజేష్ బాబు మాట్లాడుతూ, ఎంవిఆర్ ట్రస్ట్ అనేది జిల్లావాసులకు ఒక వరమని, నాన్నగారు మన ప్రాంతవాసులను, తన కుటుంబ సభ్యులుగా భావించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వాటి కొరకు మీరు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై, మనందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మనకి అండదండ లుగా నిలుస్తున్న నాన్నగారిని మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న నాన్నగారికి మీయొక్క సపోర్ట్ కావాలన్నారు. ఎం.వి.ఆర్



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నిత్య తీర్థయాత్రలు, మెడికల్ క్యాంపులో వంటివి మీ యొక్క ఆధారా భిమానులతో నిరంతరం కొనసాగుతు న్నాయన్నారు.ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు మేము కొడుకులుగా పుట్టడం మా పూర్వజన సుకృతమన్నారు. ఈ మేరకు అన్నదమ్ములను స్థానిక మహిళలు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా స్థానిక దివ్యాంగులను అన్నదమ్ములు ఇరువురు పరామర్శించి వారి యొక్క యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ మేరకు వారికి కూడా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో గంగదేవి పేట గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ పెద్దలు, ఎం.వి.ఆర్ ట్రస్ట్ సభ్యులు, యువసేన సభ్యులు, సంజు బాబు టీం తో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కంట్రోల్ రూమ్ లో 24 గంటలు అందుబాటులో ఉంటాం

### - తహసీల్దార్ మహేశ్వరరావు



**రావికమతం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** తుఫాన్ తీరానికి సమీపిస్తున్నందున ఈదురు గాలులు వర్షాలు ఉధృతం అవుతున్నాయని తహసీల్దార్ మహేశ్వర రా వు తెలిపారు సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం సాయంత్రం వరకు మండలంలో 11.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోద యిందన్నారు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణస్టం సంభవిం చలేదని తెలిపారు అయిన ప్పటికీ తుఫాన్ ఉధృతమవుతున్నందున సచివాలయ పరిధిలో సిబ్బంది తాసిల్దార్ కార్యాలయంలో తన సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశామన్నారు ఎటువంటి ప్రమాదం సంకేతాలు గుర్తించిన తక్షణం సచివాలయ సిబ్బందికి, తాసిల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని కోరారు.

## కళాశాల ప్రాంగణంలో గంజాయి మత్తుకు దూరంగా ఉండాలి విద్యార్థులు



**చింతపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** చింతపల్లి ప్రభుత్వ ఎ పి ఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి అల్లూరి సీతారామరాజు జి ల్లా చింతపల్లి ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సౌజ న్యంతో ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. రాజు చింతపల్లి సిఐ రమేష్, ఎస్సై అరు ణ్ కిరణ్, కళాశాల ప్రాంగణంలో గంజాయి మత్తుకు దూరంగాఉండాలని విద్యా ర్థులకు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు.ఇప్పటికే విద్యార్థులు మత్తు పానీ యాలకు అలవాటు పడి చెడు మార్గంలో భవిష్యత్తుని పాడు చేసుకుంటున్నారు అ న్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చదువులపై పిల్లలపై ఎంతో ఆసక్తి చూపి స్తున్నారని తల్లి దండ్రులు ఉత్సాహపడుతు కాలేజీల్లో హాస్టల్ లో సక్రమంగానే ఉంటున్నారని తల్లి దండ్రులు ఉపాధ్యాయులపై నమ్మకం, ఇంత నమ్మకాన్ని విద్యార్థులు వారి వారి తల్లి దండ్రులపై నమ్మకాన్ని పెంచుకోవాలని మంచి మార్గాలు ఎంచుకోవాలని ఎన్ఫో ర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్వ వై. రాజు విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కళా శాల విద్యార్థులు అధ్యాపకులు చింతపల్లి సీఐ రమేష్, ఎస్ఐ అరుణ్ కిరణ్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త కోర్టు భవన సముదాయం లో పోస్ట్ ఆఫీస్



**విజయనగరం లీగల్, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** కక్షి దారులకు అందరికీ అందుబాటులో వుండేలా కొత్త కోర్టు భవన సముదాయం లో పోస్ట్ ఆఫీస్ ను జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ చక్రవర్తి సోమ వారం ప్రారంభించారు.ఇటీవల కాలంలో వి టి అగ్రహారం లో వున్న జిల్లా కోర్టు భవన సముదాయం ను ఫూల్ భాగ్ లో పి జీ హాస్టల్ భవనం లో మార్చిన సంగతి అందరికి తెలిసిందే. అయితే కొద్ది రోజుల గా పోస్టల్ సేవలు వినియోగించేందుకు పోస్ట్ ఆఫీస్ మాత్రం కొన్ని శాఖాపరమైన సాంకేతిక కారణాల వలన తరలించడం జరగలేదు.దీని వలన న్యాయ వాదులు, కక్షి దారులు,సిబ్బంది కొంత మేరకు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీనిని గమనించిన జిల్లా జడ్జి చొరవ తీసుకుని పోస్టల్ శాఖ ఉన్నత అధికారుల తో సంప్రదించి పోస్ట్ ఆఫీస్ ను తరలిండానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పోస్ట్ ఆఫీస్ ను కొత్త కోర్టు భవన సముదాయం లో ఏర్పాటు చేశారు. దీన్ని సోమ వారం జిల్లా జడ్జి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఏదో సందర్భంలో వుత్తారాలు,స్టాంపులు, రిజిస్ట్రేషనలు, సేవింగ్ డిపాజిట్లు చేయటం లో పోస్ట్ ఆఫీస్ సేవలు ముఖ్య భూమిక పోషిస్తుంది. ఇది ఒక్క కోర్టు పనులకే కాకుండా ఆప్రాంతంలో నివాసులు ఈ సేవలు వినియోగించేందుకు దోహద పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ జడ్జీ యం మీనా దేవి, పోస్టల్ శాఖ ఏ యస్ పి పి సుందర నాయుడు, పిఆర్పీ శంకర నాయుడు, న్యాయ వాదులు సంఘ అధ్యక్షుడు సిహేచ్ దామోదరరావు,న్యాయ వాదులు పి హర గోపాల్,కే కృష్ణ మూర్తి అర్ వాసన్,పి మౌనిక , షేక్ హుస్సేన్ నాజర్ పి రామచంద్ర రావు, కోర్టు మేనేజర్ బీవీ యస్ నాయుడు, సూపరెండెంటు కే అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు

## అరకులోయలో రిఫ్రెషర్ శిక్షణా తరగతులు ప్రారంభం




**అరకులోయ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయలో రిఫ్రెషర్ శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని గ్రామ సచివాలయాల కార్యనిర్వాహకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వార్డు వలంటీర్లకు సంయుక్తంగా రిప్రెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పేరిట పంచాయితీరాజ్ శాఖ శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. విధులు- బాధ్యతలు, పరిపాలన సౌలభ్యం, సి సి ఏ రూల్స్ తదితర అంశాలపైన వరుసగా ఆరు రోజులపాటు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు గ్రామ సచివాలయాల కార్యనిర్వాహకులు, సచివాలయం సిబ్బంది, గ్రామవార్డు వలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థ దేశంలోనే అగ్రగామిగా దూసుకుని వెళ్తుందని ఆయన తెలిపారు. గ్రామ సచివాలయాల సిబ్బంది సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో వెంకటేష్, వెలుగు ఏపిఎం. అప్పయమ్మ, ఈఓపిఆర్డి, తదితరులు పాల్గొన్నారు.